# దిక్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

ఆదివారం, డిసెంబర్ 15, 2024 | సంపుటి - 20 | సంచిక 76 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను

అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న దిక్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును

రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.

వివరాలకు సంప్రదించండి 6305584064

## నేనెక్కడికీ పారిపోలేదు

అసత్య వార్తలపై స్పందించిన మోహన్‌బాబు



హైదరాబాద్ : మంచు మోహన్ బాబు అజ్ఞాతం లోకి వెళ్లిపోయా రంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి హత్యాయత్నం కేసులో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు 2లో

# దేశానికే ఆదర్శంగా కులగణన

## 98 శాతం కులగణన పూర్తి

- ప్రభుత్వం గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్
- అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
- రైతాంగ పోరాటంలో తెగువ చూపిన దొడ్డి కొమురయ్య
- కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయను
- అందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- గ్లోబల్ మాదిగ డే కార్యక్రమంలో సిఎం



**కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్?లోని కోకాపేట్?లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు.**

హైదరాబాద్ : కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురు మలకు అమ్ముకోవాలని చెబుతుం టానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు. "కురుము లకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టు కోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని అన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయనని, రిజర్వేషన్ల విషయంలో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనని తెలిపారు. హైదరాబాద్ లోని హెూటల్ దసపల్లాలో గ్లోబల్ మాదిగ డే 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

మిగతా 2లో

### చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

ఇటీవలే గురుకులాల డైట్? ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్? బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు.

# త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తా

చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్



- కేసు విషయంలో ఎన్నో మాట్లాడాలని ఉన్నా
- కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నా
- థియేటర్‌లో అనుకోకుండా జరిగిన ఘటన
- ఘటనలో నా ప్రమేయం లేదు: అల్లు అర్జున్
- అల్లు అర్జున్ అరెస్టును ఖండినిచిన సినీ ప్రముఖులు

హైదరాబాద్ : తనపై నమోదైన కేసుకు సంబంధించి అనేక విషయాలు మాట్లాడాలని ఉన్నా, కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేక పోతున్నట్లు అల్లు అర్జున్ స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద విషాదకర సంఘటన జరగడం పట్ల మరోసారి బాధిత కుటుంబానికి క్షమాపణలు చెప్పిన ఆయన, త్వరలోనే ఆ కుటుంబాన్ని కలుస్తా నని వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి తనకు మద్దతు ఇస్తున్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఉదయం చంచల్ గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్, జూబ్లీహిల్స్‌లోని 2లో

## త్వరలో మరో మెగా డీఎస్సీ

నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం తీపి కబురు

హైదరాబాద్ : నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు.

2లో

## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

- పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
- తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు



# దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

- దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు
- భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి
- ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు
- దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించు కుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగా ల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం మహిళ లకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్ గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. 2లో

## సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమే

- దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది
- అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!



హైదరాబాద్ : కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్ కు మద్దతుగా మాట్లా డారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతున్నారు..

మిగతా 2లో

## మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!!

- తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!
- పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు
- అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి

హైదరాబాద్ : ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభు త్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరిం చాయి. వచ్చే వారంలో అధికారి కంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకా రం.. మార్చిలో పరీక్షలు నిర్వ హించాలని, ఆ నెలాఖరు లోగా అన్ని పరీక్షలు పూర్తి 2లో

# రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలి

- బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విడ్డూరం
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్య

న్యూఢిల్లీ : రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెబితే ఇప్పుడు బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని అనడం విడ్డూరంగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ పాల్గొన్నారు. రాజ్యాంగంలో అసలు భారతీయతే లేదనీ, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్?ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ చెప్పిన మాటలను రాహుల్ గుర్తు చేశారు. ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణుడు నరికించినట్లే అదానీ, అంబానీ లాభం కోసం చిన్న వ్యాపారుల వేలిని బీజేపీ కత్తిరించిందని రాహుల్ వ్యాఖ్యానించారు. 2లో



## నేనెక్కడికీ పారిపోలేదు

పోలీసులు ప్రయత్నించగా మోహన్ బాబు కనిపించలేదని సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వార్తలపై మోహన్ బాబు స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. ఇంట్లోనే వైద్య సంరక్షణలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా ముందస్తు బెయిల్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ప్రస్తుతం ఇంట్లో వైద్య సంరక్షణలో ఉన్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

## త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తా

తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనపై చూపించిన ప్రేమ, అభిమానానికి అభిమానులకు, దేశవ్యాప్తంగా మద్దతిచ్చిన మీడియాకు కృతజ్ఞతలు చెబుతున్నానంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు. సంధ్య థియేటర్‌లో జరిగింది అనుకోని ఘటన అని, అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా సంధ్య థియేటర్‌కు వెళ్తున్నానని, ఇప్పటి వరకు 30 సార్లు సంధ్య థియేటర్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఇలాంటి దుర్ఘటన ఎప్పుడూ జరగలేదని అన్నారు. మరోవైపు జైలు నుంచి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్?కు ప్రముఖుల నుంచి పరామర్శలు వెల్లువెత్తుతున్నాయి. నందమూరి బాలకృష్ణ స్వయంగా అల్లు అరవింద్?కు ఫోన్ చేసి అల్లు అర్జున్?తో మాట్లాడి పరామర్శించారు. ఈ మేరకు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'పుష్ప' దర్శక నిర్మాతలతో పాటు హీరోలు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, రానా, నాగచైతన్య, సుధీర్ బాబు, దర్శకులు రాఘవేంద్రరావు, కొరటాల శివ, వంశి పైడిపల్లి, బి.గోపాల్?, ఆర్. నారాయణమూర్తి, నిర్మాతలు సురేశ్? బాబు, దిల్ రాజు, బీవీఎన్?ఎస్ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ సహా పలువురు సన్నిహితులు, మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్?లు అల్లు అర్జున్?ను కలిసి మద్దతు ప్రకటించారు. కాసేపు అల్లు అరవింద్, అల్లు అర్జున్?లతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ముఖ్యంగా చిరంజీవి సతీమణి సురేఖ అల్లుఅర్జున్ నివాసానికి చేరుకోగానే సోదరుడు అల్లు అరవింద్ దగ్గరుండి బన్నీ వద్దకు తీసుకెళ్లారు. తనను హత్తుకొని సురేఖ ఒకింత భావోద్వేగానికి గురికావడంతో అల్లు అర్జున్ కళ్లు చెమ్మగిల్లాయి. ఇలా సినీ, రాజకీయ ప్రముఖులు, సన్నిహితులతో అల్లు అర్జున్ నివాసం వద్ద సందడి నెలకొంది. మరోవైపు అభిమానులు ఎవరూ అర్జున్ నివాసానికి రాకుండా పోలీసులు మూడు వైపుల బారికెడ్లు ఏర్పాటు చేసి భారీ బందోబస్తు నిర్వహించారు. అల్లుఅర్జున్ అరెస్టుపై యావత్ చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అరెస్టును ఖండిస్తూ పలువురు నటీనటులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. సినిమా వాళ్లకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే ఉత్సాహం సాధారణ పౌరులపై కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు నాని తెలిపారు. మంచి సమాజంలో జీవించాలన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని, ఆ ఘటన నుంచి పరిశ్రమ ఎన్నో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ ఘటనలో ఒక వ్యక్తిని నిందించడం సరైనది కాదని నాని అభిప్రాయపడ్డారు. బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ కూడా ఇదే అంశంపై ఓ సినీ వేడుకలో పరోక్ష వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన, ఇతర అంశాలను నటీనటులు ఒక్కరే చూసుకోలేరని, జాగ్రత్తగా ఉండాలని మాత్రమే వాళ్ల చుట్టుపక్కల వారికి సూచిస్తుంటారని వరుణ్ ధావన్ తెలిపారు. ఈ విషయంలో ఒక వ్యక్తిని మాత్రమే నిందించడం అన్యాయమన్నారు. పుష్ప-2 కథానాయిక రష్మిక కూడా బన్నీ అరెస్టుపై ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తాను నమ్మలేకపోతున్నానని, సంధ్య థియేటర్ వద్ద దురదృష్టకరమని, ఆ ఘటన తన హృదయాన్ని కలచివేస్తుందని పేర్కొంది. అదే సమయంలో ఒకే వ్యక్తిని నిందించడం సబబు కాదని అల్లు అర్జున్‌కు రష్మిక తన మద్దతు ప్రకటించింది. థియేటర్ల వద్ద తొక్కిసలాట ఘటన బాధాకరమన్న నటుడు నితిన్ ఈ ఘటనను తప్పుపట్టడం కంటే దాన్ని నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. మరో కథానాయకుడు సందీప్ కిషన్ కూడా బన్నీ అరెస్టును తప్పుపట్టారు. ఊహించని ఘటనలో ఒకే వ్యక్తి ఎలా బాధ్యత వహించగలరని ప్రశ్నించారు. దర్శకుడు అనిల్ రావిపూడి కూడా స్పందిస్తూ సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మెరుగైన భద్రత అవసరాలను గుర్తు చేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుందామని పిలుపునిచ్చిన అనిల్, బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో అర్జున్ బాధ్యతాయుతంగా వ్యవహరించారన్నారు. అలాంటి వ్యక్తిని ఒక్కరినే బాధ్యత వహించమనడం సరైన నిర్ణయం కాదని అనిల్ అభిప్రాయపడ్డారు. మరో దర్శకుడు అజయ్ భూపతి అల్లు అర్జున్ అరెస్టును ఖండించారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ అల్లు అర్జున్ అరెస్టుపై ప్రభుత్వాలకు నాలుగు ప్రశ్నలు సంధించారు. పుష్కరాలు, బ్రహ్మోత్సవాల్లాంటి ఉత్సవాల్లో తోపులాటలో భక్తులు పోతే దేవుళ్లు అరెస్టు చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఎన్నిక ప్రచారాల తొక్కిసలాటలో ఎవరైనా చనిపోతే రాజకీయ నాయకులన్ని అరెస్టు చేస్తారా అని ప్రశ్నించిన వర్మ, ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఎవరైనా పోతే హీరో హీరోయిన్లను అరెస్టు చేస్తారా అంటూ తనదైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే భద్రత ఏర్పాట్లు పోలీసులు, నిర్వాహకులు తప్ప హీరోలు, ప్రజా నాయకులు ఎలా నియంత్రించగలరని ఆర్జీవీ ప్రశ్నించారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలియగానే జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి కుటుంబసభ్యులు, సన్నిహితులు తరలివచ్చారు. మెగాస్టార్ చిరంజీవి దంపతులతోపాటు మెగా బ్రదర్ నాగబాబు, రానా, దర్శకులు సుకుమార్, రాఘవేందర్‌రావు వచ్చి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అటు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు నిర్మాత దిల్‌రాజు వచ్చి స్టేషన్‌లో ఉన్న బన్నీని కలిసి ధైర్యం చెప్పారు. నాంపల్లి కోర్టుకు దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు నాగవంశీ, బన్నీ వాసు, ఎస్?కేఎన్? సహా ఆయన సన్నిహితులు హాజరై కోర్టులో జరుగుతున్న పరిణామాలను గమనించారు. ఎప్పటికప్పుడు అల్లు అర్జున్‌కు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అల్లు అర్జున్ అరెస్టుపై మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ ఏ విధంగా స్పందిస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# దేశానికే ఆదర్శంగా కులగణన

తరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఓ వర్గం చేస్తున్న పోరాటానికి మద్ధతుగా.. ఇటీవల సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వెలువడింది. దానిని ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులోని మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించినట్లు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాదిగ కుల ఉపకులాల రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని తెలియజేసిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎన్నికల సమయంలోనే తమ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దానంతట అదే రాలేదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు అనుకూలంగా తీర్పు రావటంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి వాదనను వినిపించినట్లు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు విలువరించటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదిక ప్రకటించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ సమస్యలానే ఎస్సీ వర్గీకరణ సమస్యను జఠిలంగా మారిపోయిందన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తరాలుగా మాదికలు ఆకాంక్షిస్తున్నట్లుగా రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో న్యాయం ఉందని.. వారికి న్యాయం చేయాలని ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలుపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా వర్గీకరణను అమలు చేసేందుకు చేపట్టాల్సిన విధివిధానాలు పై అధ్యయనం చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని, అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యూడిషియల్ కమిషన్ సైతం నియమించినట్లు వెల్లడించారు. మరో వారం రోజుల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, దాని ఆధారంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాదిగ కులస్తులు అడగకుండానే ప్రభుత్వంలో మంచి అవకాశాలు కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం పేషీలో ఆ సామాజిక వర్గం వాళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతోనే డాక్టర్ సంగీతను నియమించినట్లు తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్నడూ లేనివిధంగా వైస్ ఛాన్స్ లర్ గా ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు తెలిపారు. %××% వీసీగా, విద్యా కమిషన్ మెంబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించామంటూ ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గాను పగిడిపాటి దేవయ్యను నియమించామన్న రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరగదని, జరగనివ్వనని తెలిపారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు అన్ని విషయాలు విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమల్లో కొంత ఆలస్యం కావచ్చని.. కానీ తప్పక న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## దేశానికే ఆదర్శంగా కులగణన

అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్? ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్? ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్? ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్? ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్ ?నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్? విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్?ఛానల్? ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్? ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్? తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్?గ్రేడ్? చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్? ఇండియా స్కిల్స్? వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్? వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్? రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

## దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు" అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్ – వన్ రేషన్ కార్డ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. "పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది" అని మోదీ అన్నారు. "మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని అప్పటి స్పీకర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు" అని మోదీ వ్యాఖ్యానించారు. "ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులు హరించారు. వేలాది మందిని జైళ్లకు తరలించారు. కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు పన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారు. కీలక నిర్ణయాలు తీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనం" అని మోదీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో రాజ్యాంగంపై రెండో రోజులుగా చర్చ జరుగుతోంది. అధికార, విపక్ష ఎంపీలు రాజ్యాంగంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాజ్యాంగంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇస్తున్నారు. నిన్న రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి ప్రియాంక గాంధీ స్పందించారు. రెండో రోజు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. రెండో రోజు కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమయంలో అదానీ, అగ్నివీర్, పార్శ్వ ప్రవేశానికి సంబంధించి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. ఈ నేపథ్యంలోనే విపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభకు వచ్చారు. ప్రధాని మోదీ లోక్‌సభకు చేరుకోగానే బీజేపీ ఎంపీలు జై శ్రీరామ్ నినాదాలు చేయడం ప్రారంభించారు. 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర గొప్ప ప్రయాణం అని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో ముందుకు సాగుతున్నాం. ఇది సంబరాలు జరుపుకోవాల్సిన క్షణం అని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న వారందరికీ ప్రధాని మోదీ అభినందనలు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరిగిన చర్చకు ప్రధాని మోదీ స్పందిస్తూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, ఆ సమయంలో భారతదేశానికి వ్యక్తీకరించిన అన్ని అవకాశాలను అధిగమిస్తూ భారత రాజ్యాంగం ఇక్కడికి తీసుకువచ్చిందని అన్నారు. ఈ గొప్ప విజయానికి రాజ్యాంగ నిర్మాతలతో పాటు దేశంలోని లక్షలాది మంది పౌరులకు గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నానన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయంలో చాలా స్పృహతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. 1950 నుంచి భారతదేశంలో ప్రజాస్వామ్యం వస్తోందని నమ్మలేదు. భారతదేశ ప్రజాస్వామ్యం, భారతదేశ గణతంత్ర గతం చాలా గొప్పది. ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు ప్రధాని మోదీ. అందుకే భారతదేశాన్ని నేడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు. మనది భారీ ప్రజాస్వామ్యం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి తల్లి కూడా అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రాజ్యాంగంలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోదీ అన్నారు. చాలా దేశాలు మహిళలకు ఓటు హక్కును చాలా ఆలస్యంగా ఇచ్చాయని, అయితే భారతదేశంలో రాజ్యాంగం మొదటి నుండి మహిళలకు ఈ హక్కును కల్పించిందని ఆయన గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు . అందుకే భారతదేశాన్ని ప్రజాస్వామ్య మాతగా పిలుస్తారు. మనది పెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు. మనం ప్రజాస్వామ్యానికి తల్లి వంటిదని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

## మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!!

చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

## ఎట్లుండే తెలంగాణ ఎట్ల అయింది

### గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది.. : కేటీఆర్

హైదరాబాద్ : ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు.

## త్వరలో మరో మెగా డీఎస్సీ

ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమే



ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తున్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై తాజాగా బండి సంజయ్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

## రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలి

అగ్నివీర్, ప్రశ్నపత్రాల లీకేల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. మద్దతుధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనావేలిని కత్తిరించారని దుయ్యబట్టారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుంటే రాజకీయ సమానత్వం ఉండదని అంబేడ్కర్ చెప్పారన్న రాహుల్, కులగణనతో సమానత్వం వైపు అడుగులేస్తామని తెలిపారు. మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారిత వివక్షను నిషేధించాలని రాజ్యాంగం చెబితే బీజేపీ మాత్రం విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని తెలిపారు. మనుస్మృతి వంటి ప్రాచీన విధానాలతోనే దేశం నడవాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగం గురించి, భారతదేశాన్ని ఎలా నడపాలని ఆర్ఎస్ఎస్ సుప్రీం లీడర్ సావర్కర్ భావించారో చెబుతూ నా ప్రసంగాన్ని ప్రారంభించాలను కుంటున్నాను. "రాజ్యాంగంలో చెత్త విషయం ఏమిటంటే, దానిలో భారతీయత ఏమీ లేదు. మనుస్మృతి అనేది మన హిందూ దేశానికి వేదాల తర్వాత అత్యంత పూజనీయమైనది. మన ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు ఆధారమైంది." ఇవి సావర్కర్ చెప్పిన మాటలు. సావర్కర్ తన రచనల్లో మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలని ఆయన చెప్పారు. దానికి వ్యతిరేకంగానే మేం పోరాటం చేస్తున్నామన్నారు. మరోవైపు, భారత్‌లో అందరికీ సమాన ఓటు హక్కు ఉన్నప్పటికీ ఇక్కడ మైనారిటీలకు ఎలాంటి హక్కులు ఉండడం లేదని దుష్ప్రచారం చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విపక్షాలకు హితవు పలికారు. 75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్తానంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో మాట్లాడిన రిజిజూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్‌తోపాటు %బీణూ% ప్రభుత్వాలు కూడా ఎంతో కృషి చేశాయని చెప్పారు. ఇప్పుడు విపక్షాలు వారి వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దిగజార్చవద్దని హితవు పలికారు. భారత్‌లో మైనారిటీలకు చట్టబద్ధమైన భద్రత ఉందన్న మంత్రి ప్రభుత్వం ఆ నిబంధనకు కట్టుబడి ఉందని వివరించారు. ఐరోపా దేశాల్లో 48 శాతం మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలు వివక్ష ఎదుర్కొంటున్నారని ఒక సర్వేలో తేలిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో బురాలు ధరించిన ముస్లింలపై అభ్యంతరం వ్యక్తం అవుతోందని గుర్తుచేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌లోని సిక్కులు, హిందువులు, క్రైస్తవుల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలిసిందేనని వివరించారు. టిబెట్‌లో అయినా మయన్మార్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లో అయినా– మైనారిటీల పట్ల అణచివేత జరిగితే, వారికి ఏదైనా కష్టం వస్తే వారు రక్షణ పొందేందుకు మొదట వచ్చే దేశమేదైనా ఉందంటే అది భారతదేశమే. ఇది సురక్షితం కాబట్టే ఇక్కడకు వస్తారు. అలాంటప్పుడు ఈ దేశంలో మైనారిటీలకు భద్రత లేదని ఎలా అంటారు ? మైనారిటీ, మెజారిటీ వ్యక్తుల మధ్య, ప్రతీ ఇంట్లో ప్రతీ కుటుంబంలో చిన్న చిన్న గొడవలు రావడం సహజం. అంతమాత్రాన దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు మాట్లాడకూడదు. ఒక పార్టీ కోసం ఈ మాట చెప్పడం లేదు, దేశం కోసం చెబుతున్నారాణి అన్నారు.

## ప్రభుత్వ స్థలంలో నిర్మించిన

# అక్రమ చర్చిని తొలగించాలి

### - ఎమ్మెల్యేకు హిందువాహిని నాయకులు ఫిర్యాదు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అక్రమ చర్చి నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ హిందువాహిని నాయకులు శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకార్ సాయికుమార్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ స్థలంలో కొంతమంది ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్రభుత్వం నుండి గానీ, సంబంధిత అధికారుల నుండి గానీ ఎలాంటి అనుమతులు పొందకుండా అక్రమంగా చర్చి నిర్మాణ చేశారన్నారు. ఇదే విషయమై మండల తహశీల్దారు, కార్యదర్శికి సమాచారం ఇచ్చినా ఫలితం లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి అక్రమంగా నిర్మించిన చర్చి నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి, ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ



భూములను కాపాడాలని సాయికుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హిందూవాహిని ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఫిర్యాదు లేఖ అందించిన వారిలో కాల్వశ్రీరాంపూర్ బిజెపి మండల అధ్యక్షులు చిలివేరు సంపత్, వేల్పుల రమేష్, శతల్ల కుమార్, దాత రాకేష్, శ్యాంసుందర్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## డిసెంబర్ 17న ఆశ వర్కర్స్ బస్సు యాత్ర జయప్రదం చేయాలి

### - పోస్టర్ విడుదల చేసిన ఆశ వర్కర్లు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని ,పని బారం తగ్గించాలని తదితర డిమాండ్స్ సాధనకై తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి బస్సు జాతా వస్తున్నందున ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆశ వర్కర్లు అందరు పాల్గొని జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపు ఈ సందర్భంగా ఆశ వర్కర్లు బస్సుజాత పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.జ్యోతి మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పని భారం తగ్గించాలని కోరుతున్న ప్రభుత్వం స్పందించక పోవడంతోనే రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ గా బస్సు యాత్రను నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని జాబ్ చార్ట్ కూడా లేదని సర్వేలు చేంజ్ చేయిస్తున్నప్పటికీ ఎటువంటి పారితోషకం చెల్లించడం లేదని అన్నారు. మరో పోరాటానికి ఆశ వర్కర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి అమృత, బి రమ, విజయ, గౌతమి, శ్యామల, లావణ్య, స్వప్న, కృష్ణవేణి మల్లేశ్వరి ,పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపీలో అవకతవలపై శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలి

### - మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 13:** రామగిరి మండలంలోని నాగేపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవకతవకలకు మంత్రి శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించి జరిగిన అవకతవకలకు సంబంధించిన ట్రక్ షీట్లను, వే బిల్లులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రంలో ఉన్న కాంటాను ట్యాంపరింగ్ చేసి ఒక్కో బస్తాకు కిలో ఆరువందల గ్రాముల వడ్లను దోచుకుంటున్నట్లు శుక్రవారం నిర్ధారణ అయినా ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదన్నారు. రైతులు నేరుగా దొంగతనాన్ని బయట పెట్టినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదంటే దీని వెనుక పెద్ద నాయకుల ఒత్తిడి ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. సీసీ తెచ్చిన వే బిల్లులో ఒక్కో లారీకి సుమారు ఆరు క్వింటాల్లు తేడా ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని, మొత్తం వే బిల్లులు తీసుకురాకుండా వే బిల్లులు మాయం చేశారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఒక్క వడ్లగింజ కూడా అదనంగా తూకం వేయకుండా పకడ్బంధీగా అమలు చేస్తున్నామన్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ దోపిడీకి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల నుండి సుమారు 200 క్వింటాల్లకు పైగా ధాన్యం దోపిడీకి గురైనట్లు పత్రికల్లో వార్తలు వచ్చినా, నేరుగా ఐకేపీ జిల్లాస్థాయి అధికారుల పరిశీలనలో తేలినా ఇప్పటి వరకు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని, దీనిలో వాటాదారులు ఎవరెవరని ఆయన ప్రశ్నించారు. శ్రీధర్‌బాబు మాటలు నమ్మి రైతులు నిర్రందిగా ఉంటే వారిని నిలువునా దోపిడీకి గురిచేసిన వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారని, రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే తిరిగి ఇప్పించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. శ్రీధర్‌బాబు సొంత నియోజకవర్గంలో జరుగిన ఈ దోపిడీ ఒక్క నాగేపల్లిలోనే జరిగిందా లేక మంథని నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతుందా పూర్తి స్థాయి విచారణ జరుపాలని, దీనికంతటికీ శ్రీధర్‌బాబే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు శెంకేషి రవందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, మాజీ సర్పంచ్‌లు కొండవన ఓదెలుయాదవ్, గాజుల ప్రసాద్, బుర్ర శంకర్‌గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్, దామెర శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**లక్షెట్టిపేట, డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపాలిటీ పరిధిలోని జాతీయరహదారి పై శుక్రవారం రాత్రి ఆర్టీసీ బస్సు ఢీకొని ఇటిక్యాలకు చెందిన చుంచు లింగయ్య(62) అనే వ్యక్తి మృతిచెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్సై సతీష్ తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనం పై లక్షెట్టిపేట మార్కెట్ కు వెళ్తుండగా మంచిర్యాల నుండి లక్షెట్టిపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు వెనకనుండి ఢీ కొనడంతో బైకర్ అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతుని భార్య చుంచులక్ష్మీ పిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన బస్సును అదుపులోకి తీసుకొని బస్సు డ్రైవరు సంబోదు కొండయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పరామర్శ....





**జమ్మికుంట డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య సోదరుడు బుచ్చన్న అనారోగ్యంతో ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, సాయిని రవి, మొలుగూరి సదయ్య, మైస మహేందర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన పరీక్షలు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** పాలకుర్తి మండలం లంబాడి తండాలో క్షయ వ్యాధిపై వైద్యశాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. లంబాడి తండాలో నిక్షయ్ శివర్ 100 రోజులు టి బి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.. క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని నిత్యం దగ్గు వస్తే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. పరీక్షల్లో వాటి నమూనాలు పెద్దపల్లి ఆస్పత్రికి పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీబి సూపెర్వైజర్ గోపికృష, శ్రావణి, ఏఎన్ఎంలలిత,ఆశలువనిత, రాజేశ్వరి పాల్గొనడం జరిగింది. గ్రామంలో 40మందికి తెమడ పరీక్షలు నిర్వహించడం జరిగింది.

## 50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**జమ్మికుంట డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి శనివారం సుమారు ?50 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. హుజురాబాద్ లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండలానికి ?16,21,500 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రశ్నించిన ప్రతిసారీ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలపై అరెస్టులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలని హామీ ఇచ్చారు. జమ్మికుంట రూరల్1,24,500,జమ్మికుంట టౌన్ 9,64,500, వీణవంక18,95,500, ఇల్లంతకుంట 77,000 రూపాయ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పీఎస్ఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు డాక్టర్ ఐలయ్య, కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ప్రతాప తిరుమల్ రెడ్డి, గందె శ్రీనివాస్, అపరాధ ముత్యం రాజు, ఇమ్రాన్, కొండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# అల్లు అరెస్టులో రాజకీయ అత్యుత్సాహం

ఎవరైనా ప్రముఖుని అరెస్టు జరిగిన సందర్భంలో సహజంగానే చర్చ అంతా ఆ వ్యవహారం చుట్టే తిరుగుతుంది. మంచి చెడులు తప్పొప్పుల మాటలు అప్పుడు కనిపించవు. ఎవరికి తోచిన విధంగా వారు స్పందిస్తారు. ప్రజాదరణ కలిగిన నటుడు అల్లు అర్జున్ అరెస్టు విషయంలోనూ ఇదే జరుగు తోంది. ఇందులో వింత ఏమీ లేదు. ఈ అరెస్టు వ్యవహారం తెలుగు రాష్టాల్లోన్రే కాదు.. దేశవ్యాప్తంగా కూడా చర్చనీయాంశంగా మారింది. అయితే అల్లు అర్జున్ అరెస్టుపై సినిమా ఇండస్టీ కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, నేతలు స్పందించారు. ఇంకా స్పందిస్తూనే ఉన్నారు. గతంలో ఎప్పుడూ ఈ స్థాయి స్పందన రాలేదు. అల్లు అర్జున్‌కు రాజకీయాలకు సంబంధం ఏమిటి అనే ప్రశ్న ఇప్పుడు అనివార్యంగా వస్తుంది. అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఆగమేఘాల మీద స్పందించారు. అరెస్టు చేయడాన్ని ఖండించారు. ఆ తర్వాత బీజేపీ నుంచి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నాయకులు స్పందించి.. అరెస్టును తప్పుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాబట్టి వీరు అరెస్టయిన వ్యక్తికి మద్దతు ఇచ్చారని అనుకోవచ్చు. కానీ ఈ ఒక్క కారణం సరిపోతుందా అనేది ప్రజలే తేల్చాలి. ఇదే సమయంలో కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్ రెడ్డి మొదలుకొని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వరకూ ఈ అరెస్టుపై స్పందించారు. కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి.. చట్టం తన పని తాను చేసుకుపోతుందనేది రొటీన్ డైలాగ్. వీరూ అదే మాట చెప్పారు. అరెస్టును సమర్థించారు. నిజమే చట్టం తన పని తాను చేసుకుపోతుంది.. చేసుకుపోవాలి కూడా. కానీ ఇంత అత్యుత్సాహంతో ..వదిలితే ఇక దొరకడు అన్న విధంగా ఆగమేఘాల మీద అరెస్టు చేయటం అవసరమా? అనేది కూడా ప్రజలే తేల్చుకోవాలి. ఇక, వ్యవహారం సినిమా స్టార్ కు సంబంధించినది కనుక ఏపీ రాజకీయ పార్టీలు కూడా స్పందించాయి. ఐతే, అధికార టీడీపీ,, జనసేన పార్టీ నుంచి పెద్దగా స్పందన లేదు. ద్వితీయ శ్రేణి నాయకులు స్పందించి, అరెస్టును ఖండించారు. కానీ, ప్రతిపక్ష వైసీపీ తీరు ఆసక్తికరంగా ఉంది. పార్టీ అధినేత జగన్ మొదలు.. సాధారణ కార్యకర్త వరకూ బన్నీఅరెస్టుపై స్పందించారు. అన్ని పార్టీల కంటే ఓ అడుగు ముందుకేసి.. అల్లు అర్జున్ అరెస్టు వెనక చంద్రబాబు కూడా ఉన్నారని వైసీపీ ఆరోపించింది. ఇక వైసీపీ సోషల్ మీడియా అయితే.. గతంలో ఎప్పుడూ లేనివిధంగా సపోర్ట్ పోస్టింగ్ పెట్టింది. 'నువ్ మా కోసం నిలబడ్డావ్.. మేము నీ కోసం నిలబడతాం' అంటూ వైసీపీ కార్యకర్తలు పోస్టులు పెట్టారు. అటు బన్నీ కేసులో హైకోర్టులో వాదించిన లాయర్ నిరంజన్ రెడ్డి వైసీపీ తరఫున రాజ్యసభ ఎంపీగా ఉన్నారు. దీంతో ఈ వ్యవహారాన్ని వైసీపీ ఓన్ చేసుకుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భవిష్యత్ లో కాపు నేతగా పవన్ కల్యాణ్ కు బన్నీ ద్వారా చెక్ పెట్టే వ్యూహం ఏమైనా దీనిలో ఉన్నదా అనే అనుమానం కలుగుతుంది. ఇది ఇలావుంటే, బన్నీ అరెస్టు వ్యవహారంలో ఓ ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. పుష్ప-2 సక్సెస్ మీట్ సందర్భంగా అల్లు అర్జున్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి పేరు చెప్పలేదని.. అందుకే కక్షగట్టి అరెస్టు చేశారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇలాంటివి సోషల్ మీడియాలో సహజం. ఈ దెబ్బతో 'మరోసారి రేవంత్ రెడ్డి పేరు మర్చిపోరు' అంటూ పెడుతున్న కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మొత్తానికి అల్లు అరెస్టు.. అటు రాజకీయ, ఇటు సినిమా ఇండస్టీన్రి ఒక రోజంతా షేక్ చేసింది. ఒకే రోజులో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం మామూలే. కానీ ఒకే రోజులో అరెస్టు చేసి, రిమాండ్ విధించి జైలుకు తరలించి, ఆ వెంటనే బెయిల్ మంజూరు అయిన సందర్భాలు అరుదు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధిస్తే.. హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఏదేమైనా, గత కొంత కాలంగా తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు సర్వత్రా ఆసక్తికరంగా మారాయి. ఓ వైపు.. మంచు ఫ్యామిలీ ఎపిసోడ్ నడుస్తుండగానే.. ఇప్పుడు ఐకాన్ స్టార్ అరెస్టు దుమారం. త్వరలో మోహన్ బాబు కూడా అరెస్టు అవుతారనే మాట మీడియాలో వినిపిస్తోంది. ఎవరినీ ఎవరు ఊరకే ఎందుకు అరెస్టు చేస్తారు? టాలీవుడ్ సెలెబ్రిటీలపై రేవంత్ సర్కార్ కఠినంగా వ్యవహరిస్తుందనేది ఎంతవరకు కరెక్ట్? నిజంగానే టాలీవుడ్ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టిందా? నిజానికి 'టాలీవుడ్ వర్సెస్ రేవంత్ రెడ్డి సర్కార్' అన్న చర్చ.. అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయటంతోనే మొదలైందని అంటున్నారు. అక్రమాల నుంచి సినీ తారలకు మినహాయింపు ఇవ్వాలా? నేరారోపణలు వచ్చినపుడు చూసీచూడనట్టు వదిలేయాలా? ఇదేనా ప్రతిపక్షాలు కోరుకునేది. చట్టం ముందు అంతా సమానులే..అన్యాయం జరిగితే కోర్టులు ఉన్నాయి. ఇకనైనా ప్రతిభుత్వం చేసే ప్రతి పనికి వక్రభాష్యం చెప్పే దోరణనిని ప్రతిపక్షాలు విడనాడాలి. ఇదే సమయంలో ప్రభుత్వం అత్యుత్సాహాన్ని కాస్త తగ్గించుకుంటే మంచిది.

# సవాలుగా మారుతున్నవృద్ధుల సంరక్షణ



భారతదేశంలో వృద్ధుల జనాభా గణణీయంగా పెరుగుతోంది. అరవై ఏళ్లు దాటిన వారు 2021 నాటికి మొత్తం జనాభాలో 10.1 శాతం ఉండగా, 2036 నాటికి 15 శాతానికి, 2050 నాటికి 20.8 శాతానికి పెరుగుతుందని 'ఇండియా ఏజింగ్ రిపోర్టు 2023' వెల్లడించింది. అయితే వృద్ధులకు తగినట్టు నగరాలు, గ్రామాల్లో వాతావరణం ఉండడం లేదు. నీరు, గాలి అంతా కలుషితమై చాలా సమస్య లను తెచ్చిపెడుతోంది. స్వల్ప, మధ్య ఆదాయ దేశాల్లోని ప్రజలు 89 శాతం కాలుష్యాన్ని భరిస్తున్నారు. కాలుష్య పీడిత ప్రాంతాల్లో వృద్ధుల బతుకు నరకయాతన అవుతోంది. నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో వాయు కాలుష్యంతో ఏటా 4.2 మిలియన్ల అకాల మరణాలు సంభవిస్తు న్నాయని 2019లో చేపట్టిన అధ్యయనంలో వెల్లడైంది. హృదయ, శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ లకు కారణమయ్యే కాలుష్య సూక్ష్మకణాల బారిన పడడం వల్లనే ఈ మరణాలు సంభవిస్తున్నాయని అధ్యయనాల్లో నిర్ధారణ అయింది. 60 ఏళ్లు దాటిన వారిలో కాలుష్యం వల్ల వారి దైనందిన జీవన కార్యకలాపాలు సాగడం లేదని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. అమెరికాలో సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు సగటున 15,411 మందిపై నిర్వహించిన అధ్యయనంలో ఈ వివరాలు బయటపడ్డాయి. అరవై ఏళ్లు పైబడిన వారిలో కనీసం 48 శాతం మంది కాలుష్యానికి గురి కావడం వల్ల రోజువారీ కార్యకలాపాలను నిర్వహించ లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తేలింది. వాయు కాలుష్య ప్రభావాన్ని పరిశీలిస్తే పర్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం2.5, మరియు పిఎం 102.5) తోపాటు నైట్రొజన్ డయాక్సైడ్ (ఎన్‌ఒ2) అధిక సాంద్రతలు వృద్ధుల దైనందిన కార్యకలాపాలకు తీవ్ర రిస్కు కలిగించేవిగా ప్రభావం చూపిస్తున్నాయి. వాయు కాలుష్యం వల్ల వచ్చే ఇబ్బందులను వృద్ధుల్లో చాలా మంది అంతగా పట్టించుకోవడం లేదు. పిఎం2.5, పిఎం 10, నైట్రొజన్ డయాక్సైడ్ వంటి వాయు కాలుష్య రేణువులను పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో మంటపుట్టి ఆక్సీకరణ ఒత్తిడికి దారి తీస్తుంది. శరీర కండరాలు నీరసపడి పోతాయి. శ్వాసకోశ వ్యవస్థ మాత్రమే కాదు, శరీర వ్యవస్థ కూడా దెబ్బతింటుంది. 65 ఏళ్ల కన్నా ఎక్కువ వయసు ఉన్న వారు అవయవ పనితీరులో, రోగ నిరోధక స్థితిస్థాపకతలో సహజమైన క్షీణతను అనుభవిస్తున్నారు. ఈ వయసు వారు గుండె జబ్బు లు, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, మధుమేహం వంటి వ్యాధుల పీడితులై గడుపుతున్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్వహించిన లాంగిట్యూడినల్ ఏజింగ్‌స్టడీ ఆఫ్ ఇండియా 2021 నివేదిక భారత దేశం లోని వృద్ధాప్య జనాభా ఎదుర్కొంటున్న పరిస్థితులు బయటపెట్టింది. ఈ నివేదిక ప్రకారం 75 శాతం మంది వృద్ధులు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు.. ఇంకా 24 శాతం మంది డైలీ లివింగ్ కార్యకలాపాల్లో (ఎడిఎల్ ) కనీసం ఒక పరిమితిని కలిగి ఉన్నారు. 48 శాతం మందికి తమ దైనందిన వ్యవహారాల్లో ఎవరో ఒకరి సహాయం కావలసి వస్తోంది. కుటుంబాల ఆసరా లేక ప్రతి ముగ్గురిలో ఒకరు కుంగుబాటుకు గురవుతున్నారు. 32 శాతం మంది అసంతృప్తి జీవితాన్ని గడుపుతున్నారు. ఃసామాజిక రక్షణకు సంబంధించి 18 శాతం మంది వృద్ధులకు మాత్రమే ఆరోగ్య బీమా ఉంటోంది, 28 శాతం మంది వృద్ధులకు రాయితీల గురించి తెలిసినా, 70 శాతం మంది వృద్ధులు రోజువారీ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడుతున్నారు. 78 శాతం మంది ఎలాంటి పెన్షన్ సౌకర్యం లేకుండా జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వృద్ధుల సంరక్షణ సేవలు అందించే ఎల్డర్ కేర్ స్టార్టప్ ( అంకుర పరిశ్రమ)లు తెరమీదికి వస్తున్నాయి. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి ఎదురైన తరువాత వృద్ధుల సంరక్షణ ఆయా కుటుంబాలకు ఒక సమస్యగా తయారైంది. అందువల్ల వృద్ధుల సంరక్షణ కేంద్రాలను ఆశ్రయించడం తప్పనిసరి అవుతోంది. ఈ సంరక్షణ కేంద్రాలన్నీ కేవలం సేవా సంస్థల్లా కాకుండా ఎంతో కొంత నగదు చెల్లింపుల ఆధారంగా పనిచేస్తుంటాయి. అయితే పేదలైన వృద్ధులకు ఈ ఎల్డర్ కేర్ స్టార్టప్‌ల నుంచి సాయం పొందడం సాధ్యం కాదు. ఎందుకంటే ఇవి ఒక విధంగా వాణిజ్యపరమైన సంస్థలు అయినందున ప్రతినెలా వారు ఛార్జీ చేసిన మేరకు డబ్బు వెచ్చించ వలసి వస్తుంది. ఆర్థికంగా స్థితిమంతులైన కుటుంబాలలో వృద్ధులను సంరక్షిం చడానికి ప్రయివేట్ రంగంలో అనేక స్టార్టప్(అంకుర పరిశ్రమ)లు ఉన్నాయి. పేషెంట్ కేర్, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్‌వరకు సకల సౌకర్యాలు సమర్ధవంతంగా ఇవి అందజేయగలుగుతాయి.వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి వృద్ధుల ఆరోగ్యభద్రతను నిర్వహిస్తుంటారు. పాశ్చాత్య దేశాల్లో ఒంటరి వారైన వృద్ధులకు ఈ స్టార్టప్ కేర్ సెంటర్ల ద్వారా సంరక్షణ అందించాలంటే నెలకు రూ.90,000 వరకు ఖర్చు చేయవలసి వస్తుంది. అలాగే వృద్ధులైన తల్లిదండ్రులకు సంరక్షణ కోసం నెలకు రూ.2 లక్షల వరకు భరించవలసి వస్తుంది. రానున్న 30 ఏళ్ల లో ఈ ఖర్చు అమాంతంగా పెరిగే అవకాశం ఉంది. మనదేశంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాలు సేవా దృక్పథంతో నామమాత్రం గా నెలకు రూ.15,000 నుంచి 25,000 వరకు ఛార్జి చేస్తున్నాయి. అయినా ఆమేరకు కూడా చెల్లించలేని నిరుపేద వృద్ధులు దేశంలో చాలా మంది ఉన్నారు. సగటు భారతీయులకు ఈ సేవల ఖర్చు తగ్గించాలనుకోవడం ఒక సవాలే. వృద్ధుల సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి ఆర్థిక అడ్డంకులను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# జమిలి' చిక్కుముడులు అన్నీ ఇన్నీ కావు

మిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించే బిల్లులనే ప్రభుత్వం తీసుకొస్తున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సుల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల విషయం ప్రస్తుతానికి పక్కనపెట్టి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాల ఆమోదం తెలపవలసిన అవసరం లేదని చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50 శాతం రాష్ట్రాలు ఆమోదించవలసి వస్తుంది. ఈ జమిలి ఎన్నికలకు దేశంలో 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. దీని వల్ల స్థానిక, ప్రాంతీయ అంశాలు పక్కకు పోయి జాతీయ అంశాలదే పైచేయి అవుతుందని ప్రాంతీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వన్ నేషన్, వన్ ఎలక్షన్ పక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎవరెంత మొత్తుకున్నా ప్రధాని మోడీ పట్టించుకోలేదు. జమిలి ఎన్నికల ఆలోచన వెనుక ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే 2015నాటి ఓ సర్వే ప్రకారం ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 77 శాతం ఓటర్లు రెండింటా ఒకే పార్టీకి ఓటు వేస్తారని తేలింది. దీన్ని దృష్టిలో ఉంచుకునే బిజెపి నేతలు జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువస్తున్నారని ఒక అంచనా. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కారుకై తహతహలాడుతున్న బిజెపి ఓటర్ల తాలూకు ఈ ఏకకాలపు ఎన్నికల మనస్తత్వం కలిసొస్తుందని బిజెపి ఆశపడుతోంది. నిజానికి ఏకకాలంలో ఎన్నికలు అనేవి మన దేశానికి కొత్తేమీ కావు. 1951-52లో మొదటి జనరల్ ఎలక్షన్ల నుంచి లోక్‌సభ , రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతుండేవి. అయితే కాలవ్యవధి పూర్తికాకుండానే రాష్ట్ర అసెంబ్లీలు రద్దవడం ఎప్పుడైతే మొదలైందో, అప్పుడు 1967 తర్వాత నుంచి ఎన్నికల కథ మారిపోయింది. 2020 నవంబర్ 26 న జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని మోడీ జమిలి ఎన్నికల అమలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. లోక్‌సభకు, విధాన సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రభుత్వానికి ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని, ఎన్నికల ఆంక్షలు పదేపదే అడ్డుతగలకుండా అభివృద్ధి పథకాలను సజావుగా అమలు చేయడానికి వీలవుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఎన్నికల నియమావళి అమలుతో ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయన్నది వాస్తవమే అయినా ఈ సమస్యను పరిష్కరించడానికి జమిలి ఎన్నికలే శరణ్యం అనుకోవడం సమంజసం కాదని రాజ్యాంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల బట్టి శాసనసభల్లో అధికార పక్షాలు అధికారంలో ఉండే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. శాసనసభ్యుల ఫిరాయింపుల వల్ల అవి మెజారిటీ కోల్పోయి, కూలిపోయే అవకాశాలే ఎక్కువగా తటస్థపడుతున్నాయి. ఏ ఒక్కపార్టీ తగిన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పే అవకాశం లేనప్పుడు కొద్ది కాలం రాష్ట్రపతి పాలన విధించినా, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అవు తుంది. అంతేకాదు ఒక్కో రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం ఒక్కోసారి ముగింపుకి చేరుకుంటుంది. అలాంటప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగేవరకు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి కొనసా గించడం ప్రజాస్వామిక పక్రియకు తీవ్ర విఘాతం కలుగుతుందని రాజ్యాంగ నిపుణులు చెబుతు న్నారు. అయితే ఈమేరకు రాజ్యాంగ సవరణలు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుత రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాజ్యాంగం 83వ ఆర్టికల్ రాజ్యసభ పూర్తిగా రద్దు కావడమనేది లేకుండా చూస్తుంది. రాజ్యాంగ 85 వ అధికరణ పార్లమెంటను సమావేశ పర్చడం, సమావేశాలను ముగించడానికి సంబంధించినది. ఏడాదిలో కనీసం రెండు సార్లయినా పార్లమెంట్‌ను సమావేశపర్చాలని ఈ అధికరణ చెబుతోంది. అంటే ప్రతి రెండు సమావేశాల మధ్య వ్యవధి ఆరు మాసాలకు మించరాదు. ఆర్టికల్ 172 ఎమ్మ్జగ్గ÷న్సీ పొడిగింపునకు సంబంధించింది. ఆర్టికల్ 175 రాష్ట్ర శాసన సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడం, వాటికి సందేశాలను పంపించడాన్ని నిర్దేశిస్తురది. 356 అధికరణ రాష్టాల్లో్ర కల్లోల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటిని నివారించడంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనప్పుడు కేంద్రం జోక్యం చేసుకుని అక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి వీలు కల్పిస్తుంది. అప్పుడు ఈ అన్ని అధికరణాలను తగు రీతిలో సవరిస్తే కానీ జమిలి ఎన్నికలు అమలు చేయడం సాధ్యం కాదు. ప్రపంచంలో జమిలి ఎన్నికల సంప్రదాయం బెల్జియం, స్వీడన్, దక్షిణాఫ్రికాలో ఉంది. ఏదేమైనా ఈ జమిలి ఎన్నికల నిర్వహణ ఎన్నో చిక్కులు, సవాళ్లతో ముడిపడి ఉందన్నది వాస్తవం.

## జమిలి ఎన్నికలకు మా పూర్తి మద్దతు

### ఎన్నికలు జరిగేది 2029లోనే : నారా చంద్రబాబునాయుడు

అమరావతి : దేశంలో జమిలి ఎన్నికలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 2029లోనేనని స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించామని వెల్లడించారు. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతుందని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారని విమర్శించారు. వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలో పాటు ప్రతిచోటా చర్చ జరగాలని కోరారు. విజన్ 2020 సాకారమైన తీరును నేటితరం తెలుసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 ఒకరోజు కోసం పెట్టి వదిలేసేది కాదని అన్నారు. భవిష్యత్ తరాల బాగుకోసం చేసే ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని, రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047అని తెలిపారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరాత్ర ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని వెల్లడించారు.

# తిరుమలలో భక్తుల రద్దీ

### ఒక్క రోజే స్వామివారిని దర్శించిన 63,722మంది భక్తులు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు 7 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 9 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న 63,722 స్వామివారిని దర్శించుకోగా 22,225 తలనీలాలు సమర్పించు కున్నారు. భక్తులు సమర్పించు కున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.77 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు ఈవో శ్యామల రావు తెలిపారు. భక్తులు తమ సందేహాలను, సూచనలను ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చుని, భక్తులు 0877-2263261 అనే నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.



## ఆధ్యాత్మికం

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ






**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం దేవంపల్లిలోని సాంఘిక సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి డైట్ మెనూను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.... పాఠశాల వాతావరణం చూస్తే తన చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని, 1972లో కుల మతాల కతీతంగా విద్యార్థులంతా ఒకే చెట్టు కింద చదువుకోవాలని ఆశ్రమ పాఠశాలలను ప్రారంభించిన ఘనత పీవీ నరసింహారావుదేనని, అప్పటినుండి ఒక్కో హాస్టల్ లో ఒక్కో విధంగా విద్యార్థులకు ఆహారం అందుతుండడంతో, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో మంత్రి పొన్నం ప్రభాకర్, బీర్ల ఐలయ్యలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాను కోరగా విద్యార్థులందరికీ ఒకే విధంగా ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామన్ డైట్ కు శ్రీకారం చుట్టారని దీనివల్ల 8లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కవ్వంపల్లి కృతజ్ఞతలు తెలుపారు. ఏ ప్రభుత్వం ఆలోచించని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిదీ పరిగణలోకి తీసుకొని పదహారేళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలు పెంచిందని, అన్ని పోషకాలతో కూడిన ఆహారం సమయానుసారం విద్యార్థులకు అందించే పద్ధతిలో మెనూను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయించిందని, మెనూలో చూపిన విధంగా ఆహారాన్ని విద్యార్థులకు అందించాల్సిన బాధ్యత పాఠశాలల యాజమాన్యాలదేనని స్పష్టం చేస్తూ దీనిలో ఎటువంటి లోపాలు కలిగిన ప్రభుత్వం అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటుందని, వంట విషయంలో ఇంటి వద్ద ఎలాంటి పొరపాట్లు జరుగుతుందో పాఠశాలలో కూడా అప్పుడప్పుడు పొరపాటు జరుగుతుందని కావాలని ఎవరు చేయరని ఇది గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎటువంటి చింతపడనవసరం లేదని హామీ ఇచ్చారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ......తాను ప్రైవేట్ హాస్టల్ లను సందర్శించినప్పుడు ఒక్కో హాస్టల్ కు ఒక్కో విధంగా డైట్ మెనూ ఉండగా ప్రభుత్వ హాస్టల్ లో పిల్లలందరికీ సమానంగా ఆహారాన్ని అందించాలనే ప్రస్తుత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు డైట్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు.ఈ భోజనాన్ని తయారు చేసేందుకు ప్రాపర్ డైటీషియన్ సహాయంతో తెలంగాణ వాసులు ఏం తింటారో నెలకు నాలుగు వారాలు క్రమ పద్ధతిగా ఆహారాన్ని పిల్లలకు అందించేందుకు డైట్ మెనూ తయారు చేశారని పేర్కొన్నారు. గతంలో పిల్లలకు అందించే మెనూ ఏంటో కూడా తెలియకుండా పోయిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం అందరికీ కనబడే విధంగా మెనూ తయారు చేసిందని తమ పిల్లలకు ఆహారం విషయంలోఎటువంటి ఇబ్బందులు కలిగిన తల్లిదండ్రులు అదికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రభువు దేశాయ్ విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీదర్, ఎంఈఓ మధుసూదనాచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, నాయకులు వాల అంజిత్ రావు, సాయిరి దేవయ్య, కనకం అశోక్, వరహాల చారి, జి.డి శ్యాం సుందర్, కోండ్ర సురేష్, కనకం కుమార్, తోట శ్రీనివాస్, మందల బక్కారెడ్డి, నాగిశెట్టి రాజయ్య, దేవేందర్ రెడ్డి, సహదేవ్, సంతోష్, సుబాష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువును నిర్లక్ష్యం చేయవద్దు చదువే గొప్ప ఆస్తి

## - ఆర్డీఓ శ్రీనివాస్ రావు





**లక్షెట్టిపేట, డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** చదువును నిర్లక్ష్యం చేయవద్దు చదువే గొప్ప ఆస్తి అని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కామన్ డైట్ మెనూ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యం, చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు.సుమారు 40 శాతం పైగా డైట్ చార్జీలు పెంచి ఎంతో మేలు చేసిందన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఆహారం, విద్య అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీల ద్వారా ప్రభుత్వ వసతి గృహాలపై తల్లిదండ్రులకు,విద్యార్థులకు, ప్రజలకు విశ్వాసం కలిగిస్తున్నామని తెలిపారు. అంతకుముందు పలువురు విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. వసతి గృహంలో సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులతో ముచ్చటించారు. చదువుతో పాటు ఆటలపై కూడా శ్రద్ధ పెట్టాలని పలు సూచనలు చేశారు.తాను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే 5 ఉద్యోగాలు సాధించినట్లు విద్యార్థులలో ఉత్తేజం కలిగించేలా ప్రసంగించారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని మార్గనిర్దేశం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం వంట గది, స్టోర్ రూమ్, బాత్ రూమ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహ సంక్షేమాధికారికి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి, రుచి చూశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అతీష్ కుమార్, వసతి గృహ సంక్షేమాధికారులు కమటం రాజు, రాజ గోపాల్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# చలో అసెంబ్లీ విజయవంతం చేయండి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:-** కారోబార్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 17న తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కారోబార్ల మండల శాఖ అధ్యక్షుడు బర్ల భూమయ్య కోరారు.శనివారం కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు కారో బార్లు నిరసన వ్యక్తం చేశారు.ఈ నెల 17 నా జరిగే చలో అసెంబ్లీ సమావేశం నకు కమాన్ పూర్ మండల పంచాయతీ కార్మికులు అందరూ చలో అసెంబ్లీ కార్యక్రమం విజయవంతం చేయుటకు అందరూ కృషి చేయాలి అని అలాగే పంచాయతీ కార్మికులకు సమస్యలు వెంటనే పరిష్కరించాలి కోరుకున్నారు .కారో బార్ల సంఘం మండల అధ్యకుడు బర్ల భూమయ్య, అలాగే కారోబార్ల మంగ, సంతోష్, దుర్గం రాజు, సాగర్ల నరేష్, కుమార్, మరల రమేష్, అగ్గిమల్ల సంతోష్, బుస సాకేత్, మందల విజేందర్ తదితరులు పాలుగొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలో బేగంపేట విద్యార్థి ప్రతిభ

## - రామ్ చరణ్ ప్రతిభకు ప్రశంసలు




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** బేగంపేట గ్రామానికి చెందిన ఇల్లందుల రామ్ చరణ్ జిల్లా స్థాయిలో జరిగిన వైజ్ఞానిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచాడు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న రామ్ చరణ్ ప్లాస్టిక్ నుండి పెట్రోల్ డీజిల్ తయారు చేసే విధానాన్ని రూపొందించి ఎన్ టి పి సి లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక పోటీల్లో ప్రదర్శించాడు.జిల్లా కలెక్టర్, డీఈవో అధికారులు పలువురు ఉపాధ్యాయులు రామ్ చరణ్ ప్రతిభను ప్రశంసించారు.ఈ సందర్భంగా రామ్ చరణ్ తల్లిదండ్రులైన ఇల్లందుల సంజీవ్- శోభారాణి లను గ్రామస్తులు అభినందించారు.

# ఎస్సీ, ఎస్టి, బిసి, కులాలకు అన్యాయం

## - జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పునర్ మీక్షించాలి

## - ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్



**కాటారం, డిసెంబర్ -14 (ది క్రైమ్ న్యూస్):** కాటారం మండల కేంద్రంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ,ఇటీవల తీసుకొచ్చిన జీవో 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణ: గతంలో వందఉద్యోగాలు ఉంటే యాభై ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా యాభైలో ఎస్సీలకు 16 శాతం, ఎస్టీలకు 11% ,బీసీలకు 25% పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించేవారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29ను తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16% కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీనివలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని పీక కిరణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

## - దత్తాత్రేయ నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన దుద్దిళ్ల శ్రీనుబాబు దంపతులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్త నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు దంపతులు నిర్వహించిన్నారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి దత్త హోమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీనుబాబు మాట్లాడు మంథని నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దత్తాత్రేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పై చూపాలని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్లతిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రాంచందర్ రావు,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, ఎస్. కే అన్వర్, గొర్రెనరేష్, బండగోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదివి

# ఉత్తమ పౌరులుగా తయారవ్వాలి

### - ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు

**లక్షెట్టిపేట, డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదివి ఉత్తమ పౌరులుగా తయారవ్వాలని ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు అన్నారు. శనివారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల (బాలికల) ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల, డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొని మాట్లాడారు.. విద్యార్థులకు పౌష్టికాహార లోపం ఉండ కూడదని డైట్ మెనూ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిందని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం గా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 40 శాతం డైట్ కాస్మోటిక్ చార్జీల పెంపుతో విద్యార్థుల లోటుపాట్లను తొలగించడం జరిగిందని అన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువు యొక్క ఔనత్యాన్ని తగు ఉదాహరణలతో వివరించారు. చదువు తరగని ఆస్తి అని చదువు నిర్లక్ష్యం చేయొద్దని పలువురి చరిత్రకారుల జీవిత సత్యాలను ఉదాహరించారు. ఎల్లవేళలా సంబంధిత అధికారులు మీకు అందుబాటులో ఉంటారని, వసతి గృహంలో నాణ్యమైన ఆహారం, విద్యా, వైద్య విషయాల్లో ఎలాంటి లోపాలున్న విద్యార్థులు భయపడకుండా ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి వసతి గృహంలో పరిసర ప్రాంతాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. భోజనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు, ప్రతిరోజు విద్యార్థులకు డైట్ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? అంటూ విద్య, వైద్యం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, కలెక్టర్ కుమార్ దీపక్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి





కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో సంజీవ్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ , ఉపాధ్యాయులు , లక్షెటిపేట్ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# కాస్మోటిక్, కామన్ డైట్ చార్జర్ పెంపు హర్షనీయం

### - విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట
### - కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**హుజురాబాద్ డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం స్థానిక కేసీ క్యాంపులోని మహాత్మ జ్యోతిరావు పూలే, మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు,కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని,విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు. విద్యారంగ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రభుత్వం వచ్చిన వెంటనే వైద్య, విద్య రంగానికి అధిక నిధులు కేటాయించామని అన్నారు. విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో గత ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం విద్యార్థుల కాస్మోటిక్, డైట్ చార్జీలను 15 సంవత్సరాలుగా పెంచలేదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా గురుకులాల అభివృద్ధితో



పాటు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. అనంతరం వసతిగృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు. అలాగే మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినిలు డప్పు చప్పులతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి.. ప్రభుత్వం మీద బురద జల ప్రయత్నం మానుకోవాలి అని ప్రణవ్ బాబు అన్నారు.



విద్యార్థుల భోజన విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రణవ్ అన్నారు. భోజన విషయంలో ఏదైనా సందిగ్ధం ఉంటే నేరుగా పిల్లలతో కలిసి భోజనం చేసి మాట్లాడాలని సూచించారు.తప్పుడు ప్రచారాలు మానుకొవాలని మరొక్కసారి హెచ్చరించారు.పిల్లల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తల్లిలాగా చూస్తుందని అన్నారు.

# డైట్ మెనూ ఆవిష్కరణ...

**వీణవంక డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాల విద్యాలయాల సంస్థ వీణవంక పాఠశాలలో ప్రిన్సిపల్ మందారపు సంపత్ మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుమాధవ్ రెడ్డి తో కలిసి నూతన డైట్ మెనూను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మందారపు సంపత్ మాట్లాడుతూ అన్ని గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్లో ఒకే రకమైన ఆహార పట్టికను ప్రభుత్వం రూపొందించిందని, ప్రస్తుత నిత్యవసరాల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం 40% పెరుగుదలతో విద్యార్థులకు డైట్ చార్జీలు మరియు 200% పెరుగుదలతో కాస్మెటిక్ చార్జీలను పెంచిందనీ విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించడాన్నే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందని పిల్లలు బాగా చదువుకొని, తెలంగాణ సమాజానికి గొప్ప సంపదగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం వేణుమాధవ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థ వ్యాప్తంగా 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

### - ఓ.సి.పి-టు ఉపరితల గనిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు








**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం-త్రీ ఏరియా లోని ఓసిపి-టు ఉపరితల గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య, సభ్యులు పర్యటించారు.వారికి ముందుగా ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ డెబ్బులాల్ బైద్య మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ద వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని అన్నారు. గతంలో జరిగిన ప్రమాదాలు, సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షిల్డ్) ను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. తదుపరి రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహణ కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సూపర్వైజర్లు ఉద్యోగులకు భద్రత పట్ల మరింత అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, సేఫ్టీ ఆఫీసర్ ఆసీఫ్ యాసిన్, తనిఖీ బృందం సభ్యులు షేక్ మిన్హాజుద్దీన్, వీరన్న, ఎల్.దయాకర్, యం.ప్రసాద్, పి.ఆదినారాయణ, యం.మురళికృష్ణ, యం.డి.మొహిద్దిన్ సాధిక్, ఆర్.వేంకటేశ్వర్లు, కత్తులరాజు, పిట్ సెక్రెటరీలు కె.వెంకటస్వామి, ఆర్.మనోహర్, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# త్రీడీ ఆర్టిస్ట్‌ని అభినందించిన తెలంగాణ గవర్నర్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్), డిసెంబర్ 14:** ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్.ఎస్.ఆర్ కృష్ణ హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ గవర్నర్ ని కలిసే అవకాశం దక్కింది. కృష్ణ గీసిన త్రీడీ చిత్రాల్ని చాలా ఆసక్తిగా తిలకించిన గవర్నర్ దాదాపు 40 నిమిషాల పాటు త్రీడీ ఆర్ట్ గురించి అడిగి, ప్రత్యేకంగా అభినందించారు. మయసభ లోని మాయ కొలను ని త్రీడి లో చిత్రించి, గవర్నర్ ముందు కృష్ణ ప్రదర్శించారు. మహాభారత కాలంనాటి ఈ త్రీ డి ఆర్ట్ ని అభివృద్ధి చేయాలని, రాజ్ భవన్ లో కూడా ఒక త్రీడి ఆర్ట్ చేయాలని, రాజ్ భవన్ స్కూల్ లో త్రీడీ ఆర్ట్ అవగాహన వర్క్ షాప్ నిర్వహించాలని గవర్నర్ కృష్ణకి సూచించారు.. కృష్ణ రాసిన త్రీడీ డ్రాయింగ్ బుక్ ని కూడా చదివి, కృష్ణ కృషిని మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకట నవీన్ , ఉషోదయ సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి - షాది ముభారఖ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు





**పెద్దపల్లి, డిసెంబర్ 14 ( ది క్రైమ్ న్యూస్ ):** ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం రోజున ఓదెల మండలంలోని పలు గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారుల కు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ 72,08,352 /- రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణి చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వివాహం జరిపిన ఆ కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ 500 బోనస్ తో పాటు సంక్రాంతికి రైతు భరోసా అందిస్తున్నామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కూడా వడ్ల గింజ కట్టింగ్ లేకుండా కొనుగోలు చేసి రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసామన్నారు. యాసంగిలో సన్నవడ్లు సాగు చేసుకున్న రైతులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ అందిస్తుందన్నారు. సంక్రాంతి తర్వాత రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందన్నారు.ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తామని ప్రజలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు మంజూరు చేస్తామన్నారు.కాల్వ శ్రీరాంపూర్ తాసిల్దార్ నూతన భవన నిర్మాణానికి 50 లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..



# పౌష్టికాహారం అందించడానికే కామన్ డైట్ మెనూ

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**గన్నేరువరం (ది క్రైమ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లిలోని మహాత్మా జ్యోతీరావు పూలే తెలంగాణ బీసీ సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటుచేసిన నూతన డైట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..... ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెనూ ప్రకారమే విద్యార్థులకు ఆహార అందించడం జరుగుతుందని ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో విద్యావ్యవస్థ బలోపేతానికి సమున్నత మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్న సోయి లేకుండా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను నాశనం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు చోటుచేసు కోకుండా స్టోరేజీ లేఅవుట్, కిచెన్ ఫ్లోర్ మేనేజ్మెంట్, నిత్యవసర సరకుల నిల్వ, డిస్ట్రిబ్యూషన్, డైనింగ్ ఏరియా మేనేజ్మెంట్, ఫుడ్ సర్వింగ్ ప్రాక్టీస్‌లతో పాటు ఆహార సరఫరా నాణ్యతను నిర్ధారించడం, ఆహారంలో ఎలాంటి కలుషితం లేకుండా చూడటం వంటి పకడ్బందీ చర్యలు తీసుకోని ఆహారం ద్వారా వచ్చే వ్యాధులను నిరోధించడం, బోర్డర్ల వ్యక్తిగత పరిశుభ్రత పై శ్రద్ధవహించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,నాయకులు ఒగ్గు దామోదర్, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అనంత రెడ్డి, బొల్లి శంకరయ్య, ముల్కల మల్లేశం, చాడ సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బొల్లి రవి, కృష్ణమాచారి, రవీందర్ రెడ్డి, ఎండీ రజాక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం బాటలు వేస్తుంది

## - మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్





**జమ్మికుంట డిసెంబర్ 14 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం స్థానిక బీసీ వెల్ఫేర్ పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం వసతిగృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్టర్ బి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి హేమలత, ప్రిన్సిపాల్ సి ఎచ్ లచయ్య, పేరెంట్ కమిటీ సభ్యులు రజినీకర్, లావణ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు. మరియు ఎస్సీ గర్ల్స్ హాస్టల్ గణేశ్ నగర్ లో కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్, సౌందర్య హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యత పాటిస్తూ లక్ష్యాలు సాధించాలి

## - లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు, రక్షణకు అధిక ప్రాధాన్యత - రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా సాధించాలి - అన్ని ఏరియాల జీఎం.లకు సీ ఎండీ ఎన్.బలరామ్ ఆదేశం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబరు 14:** సింగరేణి 2024 ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మార్చి 31 వరకు ఇకపై రోజుకు 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. శనివారం నాడు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్పత్తి, నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. లక్ష్యాల మేరకు ఉత్పత్తి సాధిస్తున్న గనులను, ఏరియాలను ఆయన అభినందిస్తూ, వెనుకబడి ఉన్న ఏరియాలు ఇప్పుడు పుంజుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యాల సాధనతో పాటు నాణ్యతకు, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యత తగ్గినట్లయితే వినియోగదారుల విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఏరియాలో పై అధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరూ దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియటానికి ఇంకా 108 రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ఈ సమయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేస్తూ రోజుకు కనీసం 2.7 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని అదే మోతాదులో బొగ్గు రవాణా నిర్వహించాలన్నారు. బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా, ఎప్పటికప్పుడు రైల్వే అధికారులతో సంప్రదిస్తూ వినియోగదారులకు సకాలంలో బొగ్గు అందచేయాలని సూచించారు. విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా తగినంత బొగ్గును అందజేసే బాధ్యత మనపై ఉందని ఆయన తెలియజేశారు. ఆయనతో పాటు సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర్ రెడ్డి, హైదరాబాద్ జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రగతి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## - ప్రగతి పాఠశాల విద్యార్థులను అభినందించిన డీఈవో మాధవి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** ఎన్టీపీసీ టిటిఎస్ లోని జడ్పీ స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్, ఇన్ స్పైర్ లో భాగంగా తేదీ 11-12-2024 నుండి 13-12-2024 మూడు రోజులపాటు కొనసాగిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రగతి పాఠశాలకు చెందిన విద్యార్థినులు తాము రూపొందించిన నమూనాలను ప్రదర్శించారు. వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమమైన నమూనాలను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు.ఇందులో జూనియర్ లెవెల్ విభాగంలో ఫుడ్, హెల్త్ అండ్ హైజిన్ జిల్లా స్థాయి ద్వితీయ బహుమతిగా డి.అంజనశ్రీ , ఎం. వర్షిని అలాగే సీనియర్ లెవల్ విభాగంలో మ్యాస్ - పార్క్ జిల్లాస్థాయి ద్వితీయ బహుమతిగా బి సహస్ర, అంజుమ్ జబీన్ లకు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీఈవో మాధవి లు విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ ఉత్తమమైన నమూనాలను ఏర్పాటు చేసిన గైడ్ సత్యనారాయణ ని టీచర్స్ అపూర్వ , కృష్ణమూర్తి, రవీందర్, అధ్యాపక బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి అభినందించారు.

# భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన విజయవంతం

## • ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి. డిసెంబర్ – 14 ( ది క్రైమ్ న్యూస్):** భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శనివారం ఇద్దరు రాష్ట్ర మంత్రులు శంకుస్థాపనలు చేశారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాస్టల్ విద్యార్థులకు కొత్త డైట్ మెనూ ప్రారంభం, ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్) కు విచ్చేసిన రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ పర్యటన విజయవంతం అయినట్లు, ఇట్టి పర్యటనను విజయవంతం చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు, ప్రజలకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రులిద్దరిచే రేగొండ మండలం భాగిర్ధిపేట ఆర్చి వద్ద సుమారు రూ.50 కోట్లతో గణపురం మండలం బుద్ధారం గ్రామం నుండి రేగొండ మండలం కొడవటంచ గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు విత్ సెంట్రల్ లైటింగ్ మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. అనంతరం గణపురం మండలం గాంధీనగర్ గ్రామ శివారులోని మహాత్మా గాంధీ జ్యోతిభాపూలే పాఠశాల(బాలికల)లో ఈరోజు నుండి ప్రజా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కొత్త డైట్ మెనూ ను మంత్రులు ప్రారంభించి, అనంతరం అక్కడే విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మంత్రులు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం సుమారు రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 2 ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అంబేద్కర్ సెంటర్ లో ప్రజాపాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్)లో పాల్గొన్నారు. అదేవిధంగా, రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం. మొగుళ్ళపల్లి మండలానికి సంబంధించిన 108 ఉచిత అంబులెన్స్ ను ప్రారంభించి, డాక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం అక్కడి నుండి కలెక్టరేట్ వెనకాల ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ కు చేరుకుని అక్కడి నుండీ స్పెషల్ చాపర్ లో బయలుదేరి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం చేశారు. ఇట్టి అన్ని కార్యక్రమాలల్లో కాంగ్రెస్ శ్రేణులు, అన్ని శాఖల అధికారులు, మీడియా మిత్రులు పాల్గొని సక్సెస్ చేసినందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



# మోసం చేసిన మంత్రిపై చీటింగ్ కేసు పెట్టాలి

**- ముత్తారం వేదికగా ఇచ్చిన బెల్ట్‌షాప్‌ల మాట ఏమైంది - చదువుకున్నవ్యక్తి సంస్కారం ఏంటో గమనించాలే - తనను దూషించడం కాదు అభివృద్ధిపై ఆలోచన చేయాలి - ఏడాదిలో అభివృద్ధి చేయలేని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే - ప్రెస్‌మీట్‌లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420చీటింగ్ కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చే ఏడాదైనా ఒక్క హామీని అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ఆనాడు ఎన్నికల ప్రచారంలో బాగంగా ముత్తారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బెల్ట్‌షాప్‌లను తొలగించాలనే మహిళల అభ్యర్థన మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన వెంటనే తమ అధిష్టానానికి ఈ విషయం చెప్పి బెల్ట్‌షాప్‌లు లేకుండా చేస్తామని ముత్తారం వేదికగా మహిళలకు ఇచ్చిన వాగ్దానం ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. అలాగే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చిన క్రమంలో ఓ మీడియా అడిగిన ప్రశ్నకు ఎవడు చెప్పాడంటూ సమాధానం ఇచ్చాడని, ఇదేనా చదువుకున్న వ్యక్తి సంస్కారం అని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే సామాజిక వర్గానికి చెందిన ఓ వ్యక్తి మాట్లాడుతూ చదువురాని నాయకుడి మూలంగా మంథని అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ఎద్దేవా చేశారని, కానీ ఉన్నత చదువులు చదివాడని గొప్పలు చెప్పే మంథని ఎమ్మెల్యే సంస్కారం గురించి ఆలోచన చేయాలన్నారు. గత 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏం అభివృద్ధి పనులు చేశారో, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. తాము ప్రభుత్వ పనితీరును వైఫల్యాలను ప్రశ్నిస్తే కింది స్థాయి నాయకులతో దూషించేలా మాట్లాడించడం, తన సామాజిక వర్గ నాయకులతోనే తనపై దాడులు చేయించడం సరికాదని, మంథని అభివృద్ధిపై ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని మాట్లాడిన మంత్రి ఆనాడు ఎమ్మెల్యేగా ఇరిగేషన్ అధికారులతో సాధారణంగానే రివ్యూచేశానని, ఆ ప్రాజెక్టు పేరుతోనే తాము అధికారంలోకి వస్తామని మాట్లాడలేదా అని ఆయన ప్రశ్నించారు. ఓడేడు వంతెనపై ఆనాడు ప్రభుత్వంపై నిందెలు మోపిన మంత్రి ఈనాడు తమ ప్రభుత్వం అధికారంలోనే ఉంది కదా ఇప్పుడు ఒడేడ్ బ్రిడ్జి ఎందుకు పూర్తి చేయించడం లేదన్నారు. అలాగే కిషన్‌రావుపల్లి నుంచి భూపాలపల్లి వరకు రహదారి నిర్మాణం కోసం కేవలం రూ.4కోట్ల నిధులు మంజూరీ చేయలేక పోతున్నారని, ఈ రహదారి నిర్మాణంతో భూపాలపల్లి వెళ్లేందుకు దూరభారం తగ్గుతుందని ఆయన వివరించారు. ఏడాది కాలంలో అనేకం చేస్తామని మభ్యపెట్టి ఒక్క అభివృద్ధి పనిచేయాలని అసమర్థుడు మంథని ఎమ్మెల్యే అని ఆయన విమర్శించారు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మంత్రి శ్రీధర్‌బాబుపై 420కేసు నమోదు చేయాలని పోలీసులకు రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరుగుతుందని పోలీసులు స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

**- ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు నిర్వహిణ - ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు పేరు, క్వార్టర్ వివరాలు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి - ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం**

రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:- సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు దీపాలంకరణ పోటీలు, ఆటల పోటీలు, ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18 న మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలకు ఆటల పోటీలు, 19 న మధ్యాహ్నం 3:30 గంటలకు మహిళా ఉద్యోగులకు జి.యం. కార్యాలయ ఆవరణలో ఆటల పోటీలు, ఈ నెల 20 న ఉదయం 9 గంటలకు సెంటినరీ కాలనీ డిస్పెన్సరీ ప్రాంగణంలో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల చిన్నారులకు వెల్ బేబీ షో పోటీలు, అదే రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు స్థానిక కమ్యూనిటీహాలు నందు దీపాలంకరణ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. వెల్ బేబీ షో పోటీలలో పాల్గొనేవారు డిస్పెన్సరీ కార్యాలయం నందు సంప్రదించి చిన్నారుల టీకాల కార్డు తో పాటు, ఉద్యోగి గుర్తింపు కార్డు అందజేసి నమోదు చేయించు కోవాలని కోరారు.

ఉత్తమ పర్యావరణహిత గృహాలంకరణ పోటీలలో పాల్గొను ఉద్యోగులు ఈ నెల 19 సాయంత్రం 5 గంటలలోపు జి.యం. కార్యాలయంలోని పర్సనల్ విభాగం నందు సంప్రదించి వారి పేరు, క్వార్టర్ వివరాలతో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 23 న ఉదయం 9 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు

స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.



# విద్యార్థులు శ్రద్ధగా చదివితే ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు

**కామన్ డైట్ మెనును ప్రారంభించిన మహంకాళి స్వామి**




**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులు శ్రద్ధ కనబరిచి చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన పాఠశాల సిబ్బందికి సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన మెను పట్టిక విధానం లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు రామగుండం మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల(బాయ్స్ )రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్ డైట్ మెనును మహంకాళి స్వామి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సుమారుగా 100 నుండి 200 శాతం చార్జీలు పెంచడం జరిగిందన్నారు. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ, మంచి నడవడికతో టీచర్లు చెప్పే పాటలు మంచి విషయాలు శ్రద్ధగా విని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. జీవితంలో శ్రద్ధగా చదవడం వల్ల ఏదైనా సాధించవచ్చని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఏలాంటి పొరపాట్లు జరగకుండా పరిశుభ్రత విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని వంటకు ఉపయోగించే నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.పాఠశాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి పలు సూచనలు చేశారు విద్యార్థులు వారి తల్లీ తండ్రులతో కలిసి భోజనం చేశారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శిరీష టీచర్స్ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారుతున్న పేదలకు అందని రేషన్ కార్డులు

- పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వని రెండు ప్రభుత్వాలు
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు
- మార్పులు, చేర్పులకు కూడా నోచుకోని వైనం
- సంవత్సరాల తరబడి తప్పని ఎదురు చూపులు
- గ్యారంటీలకు రేషన్ కార్డు తప్పనిసరి చేసిన యంత్రాంగం
- ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్న పేదలు

**రామగిరి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** రేషన్ కార్డులు లేక నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరాని సంవత్సరాల తరబడి కొత్త రేషన్ కార్డులకు నోచుకోక ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు పేద ప్రజలు నోచుకోవడం లేదని రామగిరి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం సెంటనర్ కాలనీ లో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పేద ప్రజల బతుకులు మారుతాయని నాలుగున్నర కోట్ల ప్రజలు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సుదీర్ఘమైన తెలంగాణ సాధన కోసం పోరాటం చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల అయిన తర్వాత కూడా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వాలు తెలంగాణలో ఏర్పడ్డాయి కానీ ఉద్యమ పార్టీతో అధికారం చేపట్టి పది సంవత్సరంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం బాధాకరంమని అన్నారు. కొత్త గా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ అనేకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిన రేషన్ కార్డులు ఇవ్వకపోవడం బాధాకరంమని కొత్తగా పెళ్లి చేసుకున్న వాళ్లు చాలామంది పేదవాళ్లు రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతుంటే పరిపాలన చేసే నాయకులు మాత్రం ఇవేమీ మాకు పట్టవు అన్నట్టు వారి స్వార్ధ రాజకీయాల కోసం పనిచేస్తున్నారు. ఒకపక్క కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ కార్డు బియ్యం ఇస్తుంటే రేషన్ కార్డులు ఇవ్వడానికి వీరికి ఏమి ఇబ్బంది అని బిజెపి పార్టీ తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించుచున్నారు. ఇప్పటికైనా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోలుమూరి శ్రీనివాస్ సెంటర్ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ బిజెపి సీనియర్ నాయకులు మెరుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ బిల్లులు పెంచినందుకు సీఎంకు కృతజ్ఞతలు

**- జాడి శ్రీశైలం. నేత**



**భూపాలపల్లి. డిసెంబర్ – 14 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాస్టల్ విద్యార్థులకు మెస్ మరియు కాస్మోటిక్ బిల్లులను భారీగా పెంచినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞలు తెలుపుతున్నట్టు భూపాలపల్లి జిల్లా నేతకాని సంఘం నాయకులు జాడి శ్రీశైలం భూపాలపల్లి జిల్లా క్రైమ్ న్యూస్ ప్రతినిధికి తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**ధర్మపురి డిసెంబర్ 14, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ప్రభుత్వం డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలను పెంచిన సందర్భంగా ధర్మపురి పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపులే డిగ్రీ కళాశాల మరియు మైనార్టీ పాఠశాల, అదే విధంగా ధర్మపురి మండలంలోని మగ్గిడి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా విధ్యాధికారులు మరియు మండల నాయకులతో కలిసి పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలను పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి భట్టి కి, సంబంధిత శాఖ మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నామనీ ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 3 వ తరగతి



నుండి 7 వ తరగతి వరకు నెలకు 950 గా ఉన్న డైట్ చార్జీలను 1330 గా మరియు 8వ తరగతి నుండి 10 వ తరగతి వరకు నెలకు 1100 గా డైట్ చార్జీలను 1540 గా ఇంటర్ నుండి పిజి వరకు 1500 గా ఉన్న డైట్ చార్జీలను 2100 గా పెంచడం జరిగిందని, అదే విధంగా కాస్మొటిక్ చార్జీలను కూడా భారీగా పెంచడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో గురుకులాలను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల గురించి పట్టించుకోలేదని, గెలువక ముందు మేము హాస్టల్ కి వస్తే కనీసం లోపలికి అనుమతించలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంలో వారి కాస్మొటిక్ మరియు డైట్ చార్జీలను పెంచిన సంధర్భంగా ఈ రోజు విద్యార్థులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాలలకు సంబంధించి కొన్ని సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగిందని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని, విద్యార్థులకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న నా దృష్టికి తీసుకురావాలనీ ఈ సందర్భంగా విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదు పుట్ట మధు

## - రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కెసిఆర్ మీద ఎన్ని కేసులు పెట్టాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 14:** మంథని మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆయిలి ప్రసాద్ మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అనేక మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కెసిఆర్ మీద ఎన్ని కేసులు పెట్టాలని నాయకులు ప్రశ్నించారు. ఓడేడు బ్రిడ్జ్, తాడిచెర్ల భూపాల్ పల్లి రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని పుట్ట మధు మాట్లాడారు కదా పదేళ్లు పుట్ట మధు గాడిదలు కాసిండా అని నాయకులు ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే మేలు జరిగే ఏ పనినైనా మా నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు పూర్తి చేస్తారని తెలిపారు. 80% ఉన్న బీసీల కోసం పోరాటం చేస్తా అంటున్నావ్ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నావు కదా ఎంతమంది బీసీలను అభివృద్ధి పదంలోకి తీసుకువచ్చినవ్, ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇపిచ్చినవ్, ఎంతమంది దళితులకు దళిత బంధు, ఎంతమంది బీసీలకు బీసీ బంధు ఇపిచ్చినవ్ అని మేము అడుగుతా ఉన్నాం కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ అయినా నిర్మించినవా అని ఈ సందర్భంగా మేము అడుగుతా ఉన్నాం. వామన్ రావు దంపతులు హత్య కేసులో ఇక్కడున్నటువంటి బీసీ ఎస్సీలను ఉసిగొల్పి జైలు పాలు చేసిన దుర్మార్గుని




నువ్వు కాదా పుట్ట మధు అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తా ఉన్నాం. జేఎన్టీయూలో వందల మంది ఎస్సీ ఎస్టీ బీసీలను తొలగించిన నీచ చరిత్ర నీది కాదా పుట్టమధు. నీతి నిజాయితీ గురించి మాట్లాడతావున్నావ్ నువ్వు నీ సతీమణి నీ అల్లుళ్ళు పచ్చని పొలాల మీద మీడుతల దండు పడ్డట్టు మంథని నియోజకవర్గం మీద పడి దోచుకొని దాచుకున్న చరిత్ర నీది గంజి, గట్క, అంబలి అన్నావు ఇప్పుడు రాజగృహ, ఫాం హౌస్ లు, చేపల చెరువులు, వందల ఎకరాల భూములు, వేలకోట్ల ఆస్తులు కూడగట్టుకున్న ఇవన్నీ ఎక్కడి నుండి వచ్చినయి? నువ్వు నీతి నిజాయితీ గురించి మాట్లాడితే మంథని నియోజక వర్గ ప్రజలు నవ్వుతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాం. నువ్వు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మూడుసార్లు ఓడిపోయినవ్ అంటే ఇక్కడున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలంతా నిన్ను వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తా ఉన్నాం. శ్రీధర్ బాబు నాయకత్వంలో ఈ మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని నమ్మి ఇక్కడున్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జీవితాల్లో దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు వెలుగులు నింపుతారని వారి నాయకత్వాన్ని బలపరుస్తూ వారిని గెలిపిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తా ఉన్నాం. నువ్వు 2014లో గెలిచిన తర్వాత అనేకమంది బీసీల పైన దాడులు చేసింది నిజం కాదా అనేకమంది ఎస్సీలను హత్యగావించింది నిజం కదా అని ఈ సందర్భంగా అడుగుతూ కులాల మధ్య చిచ్చు రేపుతూ మాట్లాడితే బ్రాహ్మణ సామాజిక వర్గం మీద విరుచుకు పడుతున్నావ్ కులాలు కాదు ఈ ప్రాంతానికి కావాల్సింది అభివృద్ధి కావాలే మా నాయకుడు శ్రీధర్ బాబు విజన్ ఉన్న నాయకుడు మీరు నీ పంధ మారచ్చుకోకుండా ఇలాగే కులాల మధ్యలో చిచ్చు పెడుతూ ఈ ప్రాంతంలో అల్లర్లు చెలరేగే విధంగా మాట్లాడుతున్నారు. పోలీసు వారిని మేము కోరుతున్నాం పుట్ట మధు పైన కేసు నమోదు చేయాలే ఈ ప్రాంతంలో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాడని పోలీసు వారిని కోరుతా ఉన్నాం. నువ్వు ఇంకోసారి కులం గురించి మాట్లాడితే ఇక్కడ ఉన్నటువంటి రాష్ట్రంలో ఉన్నటువంటి బ్రాహ్మణులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ మంథని నీ ఇంటిని ముట్టడిస్తామని ఈ సందర్భంగా పుట్టమదు అని హెచ్చరిస్తాఉన్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న జనగామ నరసింగారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు ఐలి శ్రీనివాస్,ఎన్ఎస్యుఐ డివిజన్ అధ్యక్షులు కెక్కేర్ల సందీప్, నాయకులు మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్, జనగామ సడవలి,పెరుగు తేజ,అక్కపక సాధి,చంద్రు విజయ్, బుడిద రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



**ధర్మపురి డిసెంబర్ 14, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండలం నర్సయ్య పల్లె గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్యావనపెల్లి కేదార్ తండ్రి ద్యావనపెల్లి రాజన్న ఇటివలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి కొప్పుల వెంట డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, బిఆర్ఎస్ నాయకులు నేరెల్ల తిరుపతి, ఇమ్మడి రాజయ్య, చిలివేరి శ్యాం సుందర్, అయ్యోరి వేణుగోపాల్, బారతపు గుండన్న, రాజిరెడ్డి ఉన్నారు.

# చెడు కొలెస్ట్రాల్ ఎందుకు పెరుగుతోంది? దీని వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?

గత కొన్ని సంవత్సరాలుగా అనేక వ్యాధుల పరిధి పెరిగిపోతోంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనే సమస్య ఎదురవుతున్నాయి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ రెండు వ్యాధులు ప్రాణాంతకం. ఇప్పుడు కొలెస్ట్రాల్ పెరిగే సమస్య చిన్నవయసులోనే కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. దీంతో గుండెపోటు కేసులు కూడా పెరుగుతున్నాయి. అంతకుముందు పెద్దవాళ్లు చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుందనే సమస్యతో తమ వద్దకు వచ్చేవారని, అయితే గత కొన్నేళ్లుగా 20 నుంచి 30 ఏళ్లలోపు వారిలో కూడా ఈ సమస్య కనిపిస్తోందని వైద్యులు చెబుతున్నారు. ఇంతలో చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సమస్యకు ప్రజలు ఎందుకు బలి అవుతున్నారనే ప్రశ్న తలెత్తుతుంది. ఈ విషయమై కార్డియాలజిస్ట్ డా.అజిత్ జైన్ మాట్లాడుతూ.. చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రజల అనారోగ్య జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం లేకపోవడం ప్రధాన కారణాలని చెప్పారు. చాలా సందర్భాలలో, పెరిగిన చెడు కొలెస్ట్రాల్ లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో ఈ పెరిగిన కొలెస్ట్రాల్ కూడా గుండెపోటుకు కారణం అవుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ ఎంత మోతాదులో ఉండాలి? కొలెస్ట్రాల్‌లో చాలా రకాలు ఉన్నాయని డాక్టర్ జైన్ వివరించారు. ఇందులో అధిక సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే మంచి కొలెస్ట్రాల్ మరియు తక్కువ సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ అంటే చెడు కొలెస్ట్రాల్ ఉంటాయి. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ 50 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి. అయితే చెడు కొలెస్ట్రాల్ ఎల్లప్పుడూ 100 కంటే తక్కువగా ఉండాలి. అంతకంటే ఎక్కువ ఉంటే వైద్యులను సంప్రదించాలి. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు ఏమి జరుగుతుంది? చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అది గుండెలోని సిరల్లో పేరుకుపోతూనే ఉంటుందని, దాని వల్ల గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయలేకపోయి గుండెపోటు వస్తుందని డాక్టర్ జైన్ వివరిస్తున్నారు. అయితే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా దీన్ని అదుపులో ఉంచుకోవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ను ఎలా తగ్గించాలి. జంక్ ఫుడ్ మానుకోండి పరిమిత పరిమాణంలో మాత్రమే స్వీట్లు తినండి శారీరకంగా చురుకుగా ఉండండి తగినంత నిద్ర పొందండి ధూమపానం, మద్యపానం తగ్గించండి.

# తిన్న వెంటనే నిద్రపోవడం ఎంత ప్రమాదమో తెలుసా?

రాత్రి భోజనం చేసిన తర్వాత నేరుగా పడుకునే అలవాటు ఉంటే ఈరోజు నుంచి దీన్ని ఆపేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఇది జీర్ణవ్యవస్థకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు . అందుకే భోజనం చేసిన వెంటనే నిద్రపోకూడదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. తిన్న తర్వాత 2 నుంచి 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు. తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం మధుమేహం వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని చెబుతున్నారు నిపుణులు. ఈ అలవాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. అందుకే తిన్న వెంటనే నిద్రపోకండి. ఇలా చేయడం వల్ల మధుమేహం, ఊబకాయం వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది జీర్ణ సమస్యలు: రాత్రి భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వల్ల అనేక జీర్ణ సమస్యలు వస్తాయి. తిన్న వెంటనే నిద్రపోవడం జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. అదే సమయంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉంటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం కాక పొట్ట ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. గుండెల్లో మంట: తిన్న వెంటనే నిద్రపోవడం వల్ల గుండెల్లో మంట వస్తుంది. ఎసిడిటీ, గుండెల్లో మంట, గుండెల్లో మంట వంటి సమస్యలు కూడా వస్తాయి. మీరు ఇప్పటికే ఎసిడిటీతో బాధపడుతున్నట్లయితే మీరు తిన్న వెంటనే నిద్రపోకూడదు. జీవక్రియ సమస్యలు ఉండవచ్చు:తిన్నవెంటనే నిద్రపోవడం వల్ల జీవక్రియ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, ఇది ఊబకాయం, నిద్ర మరియు ఆరోగ్య సంబంధిత సమస్యలను కలిగిస్తుంది.

# చందమామలాంటి మచ్చలేని అందం మీసొంతం కావాలంటే ఉల్లి రసం ఇలా వాడండి..



జుట్టు ఆరోగ్యంగా పెరిగేందుకు చాలా మంది ఉల్లిపాయల రసాన్ని ఉపయోగిస్తారు. అయితే ఇది జుట్టుకే కాదు చర్మానికి కూడా మేలు చేస్తుంది. చర్మంపై ఏర్పడిన మచ్చలను తొలగించడంలో ఉల్లిపాయ ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ముఖంపై ఎర్రటి మచ్చల సమస్యతో బాధపడుతున్నారు. ఇది ముఖం అందాన్ని తగ్గిస్తుంది. చర్మంపై ఈ మచ్చలను తొలగించడం అంత సులభం కాదు. కానీ ఉల్లిపాయ ఆ పనిని సులభతరం చేస్తుంది. అయితే దీనికి ముందు, అసలు ఇలా ఎందుకు జరుగుతుందో మీరు తెలుసుకోవాలి? ముఖంపై ఎర్రటి మచ్చలు ఏర్పడటానికి అసలు కారణం చర్మంలో మెలనిన్ స్థాయి పెరుగుదల. శరీరంలో మెలనిన్ స్థాయిలు పెరిగడం వల్ల ఇలా జరుగుతుంది. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ పిగ్మెంటేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. మచ్చలను తొలగించడానికి ముందుగా.. 1 నుంచి 2 చెంచాల ఉల్లిపాయ రసాన్ని తీసుకోవాలి. కాటన్ సహాయంతో ఉల్లిరసాన్ని చర్మంపై ఎర్రగా ఉన్న ప్రదేశంలో అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. సుమారు 10 నిమిషాల పాటు మసాజ్ చేసిన తర్వాత ముఖం కడుక్కోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల మచ్చల సమస్య నుంచి బయటపడవచ్చు. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసంతోపాటు తేనెను కూడా ఉపయోగించవచ్చు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ముఖంపై మచ్చలను సులువుగా తగ్గిస్తుంది. 1 టీస్పూన్ ఉల్లిపాయ రసంలో కొద్దిగా తేనె కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 10 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత నీళ్లతో ముఖాన్ని శుభ్రంగా కడిగేసుకుంటే సరి.

# వారానికో బాతు గుడ్డు తినండి..!

## ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు



బాతు గుడ్లు వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కోడి గుడ్లకు రుచికరమైన, పోషకమైన ప్రత్యామ్నాయం బాతుగుడ్లు. వాటిలో ప్రోటీన్, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అదనంగా బాతు గుడ్లు, కోడి గుడ్ల కంటే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాల సాంద్రతను కలిగి ఉంటాయి. ఇవి గుండె, మెదడుకు మేలు చేస్తాయి. బాతు గుడ్లు కొంతమందికి సులభంగా జీర్ణమవుతాయి. మీ ఆహారంలో బాతు గుడ్లను చేర్చుకోవడం వల్ల మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇక్కడ తెలుసుకుందాం.. కోడి గుడ్ల కంటే రెట్టింపు ప్రయోజనం బాతు గుడ్లు వల్ల



కలుగుతుంది. బాతు గుడ్లలో ప్రొటీన్లు, విటమిన్లు, విటమిన్ బి12, విటమిన్ డి, ఐరన్, సెలీనియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. అంతే కాదు ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా చాలా ఎక్కువ. మన గుండె, మెదడు, జ్ఞాపకశక్తికి ఈ ప్రయోజనాలన్నీ చాలా మంచివి. బాతు గుడ్లు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. ఇది బరువు నిర్వహణ, కండరాల పెరుగుదల, వ్యాయామం తర్వాత కోలుకోవడానికి సహాయపడుతుంది. బాతు గుడ్లు చాలా తేలికగా జీర్ణమవుతాయి. కోడి గుడ్ల కంటే బాతు గుడ్లు చాలా ప్రయోజనాలను కలిగి ఉన్నాయని, పరిమాణం పరంగా మరింత మెరుగ్గా ఉంటాయి. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. వారానికి ఒకసారి బాతు గుడ్డు మీ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు.. బాతు గుడ్లలో యాంటీఆక్సిడెంట్ చర్యలో గణనీయమైన పెరుగుదల గమనించబడింది. బాతు గుడ్లలో ఉండే కెరోటినాయిడ్స్, అమినో యాసిడ్స్ యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ నివారణకు బాతు గుడ్లను ముఖ్యమైన ఆహారంగా తీసుకోవచ్చు. కోడి గుడ్ల కంటే డీసాల్టెడ్ బాతు గుడ్డులోని తెల్లసొన మంచి కాల్షియం శోషణను కలిగి ఉంటుంది. బరువు నియంత్రణతో పాటు, బాతు గుడ్లు కండరాల ఆరోగ్యానికి, బలానికి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత వారానికి ఒకసారి బాతు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. బాతు గుడ్లు కండరాల బలాన్ని పెంచుతుంది. కండరాల నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

# ఎండు ద్రాక్ష నీరు ఇలా తాగారంటే.. కేవలం 10 రోజుల్లోనే ఆ సమస్యలన్నీ పరార్..!



ప్రస్తుత కాలంలో ఎంతో మంది ఎదుర్కొంటున్న సమస్యల్లో అధిక బరువు కూడా ఒకటి. అధిక బరువు కారణంగా చాలా మంది అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యాయామం, వాకింగ్, హెల్దీ డైట్, జిమ్ ఇలా చాలానే ట్రై చేస్తున్నారు. అయితే కొన్ని రకాల సింపుల్ చిట్కాలతో కూడా వెయిట్ లాస్ అవ్వొచ్చని నిపుణులు చెబుతున్నారు. వెయిట్ లాస్ అయ్యేందుకు ఎండు ద్రాక్ష వాటర్ ఎంతగానో సహకరిస్తుంది. ప్రతిరోజూ ఎండు ద్రాక్ష నీరు తాగుతూ, మంచి డైట్ మెయిన్ టైన్ చేస్తూ.. వ్యాయామం చేస్తే మీకు కేవలం 10 రోజుల్లోనే రిజల్ట్ కనిపిస్తుంది. ఇలాంటి వాటర్ తాగడం వల్ల మీ బాడీ కూడా ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంటుంది. మరి ఇంకా ఎండు ద్రాక్ష నీటిని తీసుకుంటే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. బాడీని డిటాక్సిఫికేషన్ చేస్తుంది: ఎండుద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది. రోజు వారీ జీవితంలో మనకు తెలియకుండానే కాలుష్యం, తినే ఆహారం ఇలా రకరకాల కారణాల వల్ల శరీరంలో మలినాలు అనేవి చేరతాయి. కాబట్టి ఎండు ద్రాక్ష నీటిని తాగడం వల్ల శరీరంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. శరీరం ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే శక్తి కూడా లభిస్తుంది. నిద్ర లేమి సమస్యలను దూరం చేస్తుంది: బరువు పెరిగేందుకు నిద్ర లేమి సమస్యలు కూడా ఒక కారణంగా ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోతే.. తిన్నది అరగక.. పొట్టలో కొవ్వు అనేది నిల్వ ఉండిపోతుంది. అంతే కాకుండా గ్యాస్ అసిడిటీ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి మీరు ఎండు ద్రాక్ష నీటిని తాగితే నిద్ర లేమి సమస్యల్ని దూరం చేస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: ఎండు ద్రాక్ష నీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటివి లభ్యమవుతాయి. ఇవి శరీరంలోని ద్రవాల స్థాయిల్ని కంట్రోల్‌లో ఉంచుతుంది. చెమట వల్ల కోల్పోయిన శక్తి ఈ నీళ్ల వల్ల తిరిగి వస్తుంది. నాడీ వ్యవస్థ పనితీరు, కండరాల తీరును సరి చేస్తుంది. గట్ హెల్త్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల గట్ హెల్త్ కూడా మెరుగు పడుతుంది. శరీరంలో నుంచి మలినాలన్నీ బయటకు పంపుతుంది. ఎండు ద్రాక్షలో ఉండే ఫైబర్ జీర్ణ శక్తిని, మలబద్ధకం వంటి సమస్యలు రాకుండా చేస్తుంది. వెయిట్ లాస్: ఎండు ద్రాక్ష నీరు తాగడం వల్ల తక్కువ రోజుల్లోనే బరువు తగ్గుతారు. ఎండు ద్రాక్ష నీటిలో ఫైబర్ కంటెంట్ మెండుగా ఉంటుంది. కాబట్టి ఈ నీటిని తీసుకుంటే కడుపు నిండిన భావన కలుగుతుంది. గోరు వెచ్చటి నీటిలో 3 లేదా 4 ఎండు ద్రాక్షను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం లేవగానే ఆ నీటిని తాగి ఎండుద్రాక్ష తినాలి.

# క్యాన్సర్ భూతాన్ని పారదోలే అద్భుత ఫలం.. ఎక్కడ కనిపించినా వదిలిపెట్టకండీ!

ఆప్రికాట్ పండు చాలా రుచికరమైన పండు. యాంటీఆక్సిడెంట్లతో నిండిన ఈ పండులో పోషకాలు కూడా ఎక్కువగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. వీటిని రోజు వారీ ఆహారంలో క్రమం తప్పకుండా తింటే ఎన్నో ప్రయోజనాలు పొందుతారు. ఆప్రికాట్ పండును సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇందులో చాలా తక్కువ కేలరీలు ఉంటాయి. అయితే పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. ఆప్రికాట్ పండ్లలో బీటా కెరోటిన్, లుటిన్, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, జియాక్సంతిన్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్ పండ్లు కళ్లకు కూడా చాలా మేలు చేస్తాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులో బీటా కెరోటిన్, విటమిన్ ఎ, జియాక్సంతిన్ ఉంటాయి. ఈ మూడు పదార్థాలు కళ్లకు ఎంతో మేలు చేస్తాయి. ఆప్రికాట్‌పండ్లు కంటిశుక్లం, రేచీకటి ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆప్రికాట్ పండ్లలో వివిధ రకాల ఫైబర్ ఉంటుంది. కాబట్టి ఈ పండు తింటే జీర్ణం సులువుగా కడుపు క్లీన్ చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. బీటా–కెరోటిన్, లుటిన్, జియాక్సంతిన్, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు వంటి పదార్థాలు శరీరంలోని యాంటీ–క్యాన్సర్ ఏజెంట్లుగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఆప్రికాట్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. ఆప్రికాట్ పండ్లలో అధికంగా పొటాషియం ఉంటుంది. కాబట్టి ఇది రక్తపోటును పెంచదు. ఆప్రికాట్ కూడా కాలేయం దెబ్బతినకుండా కాపాడుతుంది. ఈ పండు కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆప్రికాట్ పండ్లు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ తగ్గకుండా కాపాడుతాయి. అంటే మీరు ఎంత కష్టపడి పనిచేసినా శరీరం బలహీనపడకుండా ఉంటుంది.

# తమలపాకును నీళ్లలో మరిగించి తాగితే ఏమవుతుందో తెలుసా..? నమ్మలేని లాభాలు..





ఇందుకోసం ముందుగా పొయ్యి మీద ఒక పాత్ర పెట్టి, ఒక గ్లాసు నీళ్లు పోసి, ఒక తమలపాకును ముక్కలుగా కట్ చేసి అందులో వేయాలి. 5 నుంచి7 నిమిషాలు మరిగించి ఆ నీటిని వడకట్టి తాగాలి. మలబద్దకం సమస్య ఉన్నవారికి ఈ తమలపాకు నీరు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పేగు కదలికలు బాగా జరిగేలా చేస్తుంది. శరీరంలో వాపులను తగ్గిస్తుంది. తమలపాకులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫాన్ని తొలగిస్తుంది. అలాగే జలుబు, దగ్గు, గొంతు నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. మధుమేహం నియంత్రణలో కూడా తమలపాకు నీరు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచటమే కాకుండా, మధుమేహం కారణంగా వచ్చే సమస్యలను కూడా తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలను కూడా తమలపాకు నీరు నియంత్రిస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. తమలపాకులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండుటవల్ల ఆస్తమాను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేగాక తమలపాకును మౌత్ ఫ్రెషనర్‌గా ఉపయోగిస్తున్నారు. ఇది నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. తమలపాకు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుంది. అయితే తమలపాకు నీటిని ఎప్పుడపడితే అప్పుడు తాగడం కూడా మంచిదికాదు. రోజులో ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

# వయసు పెరిగినా యవ్వనంగా కనిపించాలంటే.. ఈ పండ్లు తినండి! ఏంజెల్స్‌లా మెరిసిపోతారు

ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ యవ్వనంగా, అందంగా కనిపించాలని కోరుకుంటారు. దీని కోసం అనేక రకాల చికిత్సలు కూడా తీసుకుంటూ ఉంటారు. బ్యూటీ పార్లర్లలలో రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వినియోగిస్తుంటారు. కానీ ప్రతీసారి ఆశించిన ఫలితాలు అందకపోవచ్చు. నిజానికి, చర్మం యవ్వనంగా కనిపించాలంటే కొన్ని ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అలాగే చెడు జీవనశైలి కారణంగా కూడా చర్మ సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. ఏది ఏమైనప్పటికీ, వేసవి కాలంలో సూర్యుని కిరణాల కారణంగా చర్మం దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల అతి చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖంపై, ముడతలు, మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే ఆహారాలు తీసుకోవాలో ఇక్కడ తెలుసుకుందాం.. బెర్రీ పండ్లు యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు బెర్రీలలో పుష్కలంగా లభిస్తాయి. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీస్, బ్లాక్బెర్రీస్ తినడం వల్ల చర్మం యవ్వనంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మంలో వేగవంతమైన మార్పులను నెమ్మదించేలా చేస్తాయి. దీనితో పాటు బెర్రీలు ఆక్సీకరణ ఒత్తిడిని తొలగించడంలో కూడా సహాయపడతాయి. డ్రై ఫ్రూట్స్ బాదం, వాల్‌నట్, జీడిపప్పు, వాల్‌నట్, గుమ్మడికాయ గింజలు వంటి డ్రై ఫ్రూట్స్ చర్మానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. చర్మానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్ రోజూ తినడం వల్ల ఇందులో ఉండే విటమిన్–ఇ, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా చర్మానికి అందుతాయి. కొవ్వు చేప నాన్ వెజ్ ఫుడ్ ఇష్టపడే వారు చర్మాన్ని కాపాడుకోవడానికి ఫ్యాటీ ఫిష్ ను తమ డైట్ లో చేర్చుకోవచ్చు. చర్మంపై కనిపించే వృద్ధాప్య సంకేతాలను నివారించడంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కొవ్వు



చేపలలో ఒమేగా –3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి. వీటితోపాటు గ్రీన్ టీ ద్వారా కూడా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. గ్రీన్ టీని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల చర్మ కణాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# అధిక రక్తపోటు ఎంత ప్రమాదమో తెలుసా? నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం తప్పదంటున్న నిపుణులు



హైపర్ టెన్షన్ కూడా ఓ విధమైన సైలెంట్ కిల్లర్. అధిక రక్తపోటు ప్రాణాలను నెమ్మదిగా హరిస్తుంది. మీకూ అధిక రక్తపోటు సమస్య ఉంటే ప్రతిరోజూ తప్పకుండా మెడిసిన్ తీసుకోవాలి. అధిక రక్తపోటు వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. అసలు అధిక రక్తపోటు ఎందుకు దాడి చేస్తుంది? ఈ సమస్యను ఎలా నియంత్రించవచ్చు వంటి వివరాలు నిపుణుల మాటల్లో తెలుసుకుందాం. బిర్లా హార్ట్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సబ్యసాచి పాల్ మాట్లాడుతూ.. రక్తపోటు వెనుక అనేక జీవనశైలి కారకాలను వివరించారు. వీటిలో వ్యాయామం నుంచి ఊబకాయం, ధూమపానం వరకు అనేక కారకాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని డాక్టర్ సబ్యసాచి పాల్ అంటున్నారు. కానీ రోజువారీ ఏరోబిక్ వ్యాయామం రక్తపోటును పెంచుతుంది. ముఖ్యంగా రక్తపోటు అదుపులో లేని వారు, శరీర బరువు పెరిగినవారికి, ఊబకాయంతో బాధపడుతున్నవారికి గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. ఊబకాయం కారణంగా అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా తరచుగా సంభవిస్తుంది. ఇది రక్తపోటు ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ప్రిజర్వేటివ్స్, చక్కెర, ఉప్పుతో కూడిన ప్రాసెస్ చేసిన ఆహారాలు రక్తపోటుకు కారణమని డాక్టర్ సబ్యసాచి పాల్ చెబుతున్నారు. ఇందులో అధిక మొత్తంలో కేలరీలు, సోడియం ఉంటుంది. ఇవి అధిక రక్తపోటుతో పాటు కిడ్నీ సమస్యలు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి. అధిక రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి ఫాస్ట్ ఫుడ్ మానుకోవడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రక్తపోటు ప్రమాదాన్ని నివారించడానికి, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలని డాక్టర్ పాల్ సూచిస్తున్నారు. జీవనశైలి కారకాలు మాత్రమేకాకుండా, రక్తపోటుకు మరొక కారకం కూడా ఉంది. అధిక రక్తపోటుకు ఒత్తిడి కూడా కారణం. ఒత్తిడిని తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. మీరు హైపర్‌టెన్షన్ రోగి అయితే, ప్రతిరోజూ తప్పనిసరిగా మందులు వాడాల్సి ఉంటుంది. బిఎమ్ బిర్లా హార్ట్ హాస్పిటల్ కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అంజన్ సియోటియా ఈ విషయాన్ని సూచిస్తున్నారు. చాలా మంది హైపర్ టెన్షన్ కు చికిత్స తీసుకోరని డాక్టర్ అంజన్ అంటున్నారు. సగం కంటే ఎక్కువ మందికి తమకు అధిక రక్తపోటు ఉందనే విషయమే తెలియదు. ఎందుకంటే వారు ఎప్పుడూ రక్తపోటును క్రమం తప్పకుండా టెస్ట్ చేయించుకోరు. అలాగే దీనిపై అవగాహన ఉన్న రోగులలో కూడా సగం మంది రోగులు రోజూ మందులు తీసుకోరు. ఈ కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుంది. చికిత్స చేయకపోతే సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. దీంతో పక్షవాతం, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి తరచుగా రక్తపోటు పరీక్షించుకోవాలి. అలాగే మందులు తీసుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. ఇలాచేస్తే రక్తపోటును నియంత్రించడం సులభతరం అవుతుంది.

# నెలకు రూ.1000తోనే రూ. 8లక్షలు సంపాదించే అవకాశం.. పైగా పూర్తిగా పన్ను రహితం..

మీరు ఏదైనా మంచి పథకంలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నారా? అది మీరు వెచ్చించే ప్రతి రూపాయి తిరిగి అధిక మొత్తంలో రాబడి రావాలని కోరుకుంటున్నారా? అయితే ఈ కథనం మీ కోసమే. ఈ పథకంలో పెట్టుబడికి గ్యారంటీ వడ్డీతో రాబడిని అందించే బెస్ట్ స్కీమ్ ను మీకు అందిస్తున్నాం. దీనిలో కచ్చితమైన రాబడి అందుతుంది. పైగా ప్రభుత్వ భరోసా కూడా ఉంటుంది. అదే పోస్ట్ ఆఫీసులో అందుబాటులో ఉంటుంది. ఆ పథకం పేరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్). ఇది ప్రభుత్వం హామీనిచ్చే పథకం. ఇందులో దీర్ఘకాలంలో మంచి రాబడులు అందుతాయి. ఎక్కువ కాలం పెట్టుబడులు చేయాల్సి ఉంటుంది. దీనిలో నెలకు మీరు రూ. 1000 పెట్టుబడి పెడుతూ ఉంటే మెచ్యూరిటీ సమయానికి రూ. 8లక్షల కంటే ఎక్కువ సంపాదించుకోవచ్చు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. 15ఏళ్లకు మెచ్యూరిటీ.. పథకం 15 సంవత్సరాలలో మెచ్యూర్ అవుతుంది. మీరు దీని నుంచి మరింత ప్రయోజనం పొందాలనుకుంటే, మీ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. పీపీఎఫ్‌లో ఏటా రూ.500 నుంచి రూ.1.5 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రస్తుతం దానిపై 7.1 శాతం వడ్డీ ఇస్తోంది. ఈఈఈ కేటగిరీకి



చెందిన ఈ పథకంలో, వడ్డీని కూడా మూడు మార్గాల్లో ఆదా చేసుకోవచ్చు. ఇందులో పెట్టుబడి పెట్టేందుకు ఏదైనా పోస్టాఫీసు లేదా ప్రభుత్వ బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. మీరు ఈ పథకంలో నెలకు కేవలం రూ. 1,000 పెట్టుబడి పెడితే, మీరు కొన్ని సంవత్సరాలలో రూ. 8 లక్షల కంటే ఎక్కువ జోడించవచ్చు. 8 లక్షలకు పైగా ఎలా.. ఈ పథకంలో ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, ఏడాదికి రూ.12,000 ఇన్వెస్ట్ చేస్తారు. స్కీమ్ 15 సంవత్సరాల తర్వాత మెచ్యూర్ అవుతుంది. అయితే మీరు దీన్ని ఒక్కొక్కటి 5 సంవత్సరాల బ్లాక్‌లలో రెండుసార్లు పొడిగించాలి. 25 సంవత్సరాల పాటు నిరంతరంగా పెట్టుబడిని కొనసాగించాలి. 25 ఏళ్ల పాటు ప్రతి నెలా రూ.1,000 ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.3,00,000 ఇన్వెస్ట్ చేస్తారు. కానీ 7.1 శాతం వడ్డీ ప్రకారం, మీరు వడ్డీ నుంచి రూ. 5,24,641 మాత్రమే తీసుకుంటారు. మీ మెచ్యూరిటీ మొత్తం రూ. 8,24,641 అవుతుంది. మూడు మార్గాల్లో పన్ను ఆదా.. పీపీఎఫ్ అనేది ఈఈఈ కేటగిరీ పథకం, కాబట్టి మీరు ఈ పథకంలో 3 రకాలుగా పన్ను మినహాయింపు పొందుతారు. ఈఈఈ అంటే మినహాయింపు మినహాయింపు మినహాయింపు. ఈ కేటగిరీలోకి వచ్చే పథకాలలో, ఏటా డిపాజిట్ చేసిన మొత్తంపై పన్ను ఉండదు, ఇది కాకుండా, పథకంలో ప్రతి సంవత్సరం సంపాదించిన వడ్డీకి పన్ను విధించరు. మెచ్యూరిటీ సమయంలో అందుకున్న మొత్తం కూడా పన్ను రహితం అంటే పెట్టుబడి, వడ్డీ, రాబడి మూడింటిలోనూ పన్ను ఆదా అవుతుంది. పొడిగింపు నియయం ఇలా.. పీపీఎఫ్ ఖాతా పొడిగింపు 5 సంవత్సరాల బ్లాక్‌లలో జరుగుతుంది. పీపీఎఫ్ పొడిగింపు విషయంలో, పెట్టుబడిదారుడికి రెండు రకాల ఎంపికలు ఉన్నాయి. మొదటిది, కంట్రీబ్యూషన్ కడుతూనే ఖాతా పొడిగింపు. రెండవది, పెట్టుబడి లేకుండా ఖాతా పొడిగింపు. మీరు కంట్రీబ్యూషన్ కడుతూనే పొడిగింపు పొందాలనుకుంటే మీరు ఖాతా ఉన్న బ్యాంకు లేదా పోస్టాఫీసుకు దరఖాస్తును సమర్పించాలి. మెచ్యూరిటీ తేదీ నుంచి 1 సంవత్సరం పూర్తికాకముందే మీరు ఈ దరఖాస్తును అందించాల్సి ఉంటుంది.

# కొత్త స్విఫ్ట్‌కు మార్కెట్లో తీవ్ర పోటీ.. ఆ మూడింటిలో ఏది బెస్ట్..

మారుతి సుజుకీ నుంచి 2024 మోడల్ స్విఫ్ట్ మన దేశంలో లాంచ్ అయ్యింది. ఇది ఇక్కడ లాంచ్ అయిన నాలుగో జనరేషన్ స్విఫ్ట్. మొదటి తరం 2005లో, రెండవ తరం 2011లో, మూడవ తరం 2018లో ప్రారంభమైంది. ఇప్పుడు నాల్గో తరం స్విఫ్ట్ భారతీయ మార్కెట్లో అధికారికంగా ప్రారంభమైంది. ఈ కారు హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్, సిట్రోయిన్ సీ3, బాలెనో వంటి దాని కార్లతో బ్రాండ్లతో పోటీ పడనుంది. ఈ నేపథ్యంలో అసలు కొత్త వేరియంట్ స్విఫ్ట్ పూర్తి వివరాలతో పాటు మార్కెట్లో ఇతర పోటీదారులతో పోల్చితే దీని పరిస్థి ఏమిటి? ధర, స్పెసిఫికేషన్లు, ఫీచర్ల వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.. మారుతి సుజుకీ స్విఫ్ట్ ధర.. 2024 మారుతీ సుజుకి స్విఫ్ట్ ధర రూ. 6.49 నుంచి 9.64 లక్షల ఎక్స్-షోరూమ్ ధరల శ్రేణిలో ఉంటుంది. స్విఫ్ట్ దాని ధరలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తోంది. ప్రస్తుం ఇదే బ్రాండ్ అయితన బాలెనో రేంజ్‌లో దీని ధర ఉంది. బాలెనో ఎక్స్-షోరూమ్ ధర రూ. 6.66 నుంచి 9.88 లక్షల వరకు ఉంది. బాలెనో పరిమాణంలో చాలా పెద్దది, స్విఫ్ట్ తో పోల్చితే ఎక్కువ ప్రీమియం లుక్ లో కనిపిస్తుంది. 2024 మారుతి సుజుకి స్విఫ్ట్.. 2024 స్విఫ్ట్ 3860 ఎంఎం పొడవు, 1735 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 265 ఎల్ బూట్ స్పేస్, 245ఎంఎ వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 80.46 బీహెచ్పీ, 111.7 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే కొత్త 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్తో వస్తుంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ట్రాన్స్మిషన్ ఆప్షన్లతో వస్తుంది. ఇది ఎంటీ వెర్షన్ కు 24.8 కేఎంపీఎల్, ఏఎంటీ వెర్షన్ కు 25.75 కేఎంపీఎల్ మైలేజీని అందిస్తుంది. భద్రత పరంగా ఇది 6-ఎయిర్ బ్యాగ్ లను కలిగి ఉంటుంది. అలాగే స్టాండర్డ్, ఈఎస్సీ, హిల్ హెల్డ్ అసిస్ట్, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక వైపు పార్కింగ్ సెన్సార్లు, పార్కింగ్ కెమెరా, ఐసో ఫిక్స్ పాయింట్లతో అమర్చబడి ఉంటుంది. దీని ఫీచర్ లిప్స్ ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్ స్టాండర్డ్, 6-స్పీకర్ ఆర్కమిస్ సౌండ్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్ అసిస్టెంట్, 9 అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ ఛార్జర్, స్పస్ పార్క్/స్టాప్ బటన్, క్రూయిజ్ కంట్రోల్ రియర్ వైపర్ అండ్ వాషర్, ఆటో హెడ్ ల్యాంప్లు, యూఎస్బీ ఏబీసీ బోర్డు, కనెక్ట్ చేసిన కార్ టెక్నాలజీ అందుబాటులో ఉంటుంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్.. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ ను రూ. 5.92 నుంచి రూ. 8.66 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో అందిస్తుంది. ఇది 3815 ఎంఎం వెడల్పు, 1680 ఎంఎం వెడల్పు, 1520 ఎంఎం ఎత్తు, 260 ఎల్ బూట్ స్పేస్, 2450 ఎంఎం వీల్ బేస్ కలిగి ఉంది. ఇది 81.86 బీహెచ్పీ, 113.8 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేసే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ తో అందించబడుతుంది. ఆఫర్లో ఉన్న ట్రాన్స్ మిషన్ ఎంపికలలో 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ ఉన్నాయి. ఈ కారు పెట్రోల్, సీఎన్జీ ఆప్షన్లలో అందుతుంది. భద్రత పరంగా హ్యుందాయ్ గ్రాండ్ 110 నియోస్ 6-ఎయిర్ బ్యాగ్ లతో వస్తుంది. స్టాండర్డ్, ఈఎస్సీ, వీఎస్ఎం, హెచ్ఏసీ, ఏబీఎస్ తో కూడిన ఈ8డీ, టీపీఎంఎస్, ఐసోఫిక్స్ పాయింట్లు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఫాలో మీ హెరీమ్ హెడ్ ల్యాంప్, 3- పాయింట్ సీట్ బెల్ట్ ను కలిగి ఉంటుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్, ప్రొజెక్టర్, హెడ్ ల్యాంప్, షార్ఫోన్ యాంటెన్నా.. 3.5 అంగుళాల ఎంఐడీ, 8 అంగుళాల ఇన్ఫోటైన్ మెంట్ సిస్టమ్, యపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, వాయిస్



రికగ్నిషన్, యూఎస్బీ పోర్టు, వైర్ లెస్ ఛార్జర్, పుష్ స్టార్ట్/ఫ్లాప్ బటన్, ఈపీఎస్, ఆటోమేటిక్ హెర్ల్యాంప్లు, వెనుక వైపర్, వాషర్ వంటివి ఉన్నాయి. సిట్రోయెన్ సీ3.. మరోవైపు సిట్రోయెన్ సీ3 హ్యాచ్ బ్యాక్ రూ. 6.16 నుంచి 9.23 లక్షల ఎక్స్-షోరూమ్ ధర పరిధిలో లభిస్తుంది. దీని పొడవు 3981 ఎంఎం, వెడల్పు 1733 ఎంఎం, ఎత్తు 1586 ఎంఎం, 315 ఎల్ బూట్ స్పేస్, వీల్ బేస్ వీల్బేస్ 2540 ఎంఎం ఉంటుంది. దీనికి 180 ఎంఎం గ్రౌండ్ క్లియరెన్స్ ఉంది. సిట్రోయిన్ సీ3 రెండు ఇంజిన్ ఎంపికలతో లభిస్తుంది. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 80.87 బీహెచ్పీ, 115 ఎన్ఎం టార్క్, 1.2 లీటర్ టర్బోచార్జ్ పెట్రోల్ ఇంజిన్ 108.50 బీహెచ్పీ, 190ఎన్ఎం టార్క్ ఉత్పత్తి చేస్తుంది. పెట్రోల్ ఇంజిన్ 5-స్పీడ్ ఎంటీతో.. 1.2 ఎల్ పెట్రోల్ ఇంజిన్ 6-స్పీడ్ ఎంటో వస్తుంది. ఈ రెండు ఇంజిన్ ఎంపికలు 5-స్పీడ్ ఎంటీతో అందుబాటులో ఉన్నాయి. ఈ రెండూ మోడళ్లు 19.3 కిలోమీటర్ల మైలేజీని అందిస్తాయి. భద్రత పరంగా డ్యూయల్-ఎయిర్ బ్యాగ్ లు, ఈబీడీతో కూడిన ఏబీఎస్, వెనుక పార్కింగ్ సెన్సార్లు, వెనుక పార్కింగ్ కెమెరా, ఈఎస్పీ, హిల్ హెరీల్డ్, టీపీఎంఎస్, కలిగి ఉంటుంది. ఫీచర్ల విషయానికి వస్తే ఎల్ఈడీ డీఆర్ ఎల్, ఫ్రంట్ అండ్ రియర్ స్కిడ్ ప్లేట్లు, 10.24-అంగుళాల ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ యాపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటివి ఉంటాయి. ఏది బెస్ట్? అన్నింటినీ దృష్టిలో ఉంచుకుంటే, సిట్రోయన్ సీ3 పరిమాణం, బూట్ స్పేస్ పరంగా ఈ మూడింటిలో అతిపెద్దది. ఇది అధిక గ్రౌండ్ క్లియరెన్స్ను కూడా అందిస్తుంది. సీ3 బహుళ ఇంజిన్ ఎంపికలను కూడా అందిస్తుంది. ఇది చాలా శక్తివంతమైనది. అయితే ఇది దాని పోటీదారుల వలె ప్రామాణికంగా 6 ఎయిర్ బ్యాగ్ లను కలిగి లేదు. అయితే ఇది ఫీచర్ల పరంగా ఇతర పోటీ దారులతో సమానంగా ఉంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ మార్కెట్లో 4- సిలిండర్ పెట్రోల్ ఇంజన్ కోసం వెతుకుతున్న వారికి ఇది బెస్ట్. అయితే స్విఫ్ట్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఇది ఎంటీ, ఏఎంటీ రెండు వెర్షన్లలో కూడా చాలా సమర్థవంతంగా పని చేస్తుంది కాబట్టి మీరు పవర్, ఎకానమీ మిశ్రమం కోసం చూస్తున్నట్లయితే, 2024 స్విఫ్ట్ బెస్ట్ ఆప్షన్.

# బడ్జెట్ కార్ల రంగంలో విప్లవం.. భారత్‌లో నయా కారు రిలీజ్ చేస్తున్న టాటా



టాటా మోటార్స్ భారతీయ మార్కెట్లో ఆల్ట్రోజ్ రేసర్‌ను విడుదల చేయడానికి వేదికను సిద్ధం చేస్తోంది. అయితే ఈ వార్తను ఆ కంపెనీ అధికారికంగా ధ్రువీకరించలేదు. కానీ ప్రెజెంటేషన్‌కు సంబంధించిన లీకైన చిత్రం ప్రకారం భారతీయ వాహన తయారీదారు జూన్ ప్రారంభంలో కొత్త కారును విడుదల చేయనున్నారని తెలుస్తుంది. ఈ కారు ఇండియన్ మార్కెట్లో విక్రయిస్తున్న ఆల్ట్రోజ్ హ్యాచ్‌బ్యాక్‌కు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ అని గమనించాలి. బ్రాండ్ ఈ కారును రెండుసార్లు ప్రదర్శించింది. ఆటో ఎక్స్పో 2023లో ఒకసారి, ఈ సంవత్సరం భారత్ మొబిలిటీ షోలో కూడా ప్రదర్శించింది. ఈ నేపథ్యంలో టాటా ఆల్ట్రోచ్ న్యూ వేరియంట్ గురించి వివరాలను తెలుసుకుందాం. టాటా ఆల్ట్రోజ్ రేసర్ డ్యూయల్-టోన్ పెయింట్ స్కీమ్‌తో వస్తుంది. ఈ కారు బోనెట్, కారు పైకప్పు మధ్యలో రెండు చారలు ఉంటాయి. దాని ప్రత్యేక గుర్తింపులో భాగంగా కారు గ్రిల్, కొత్త అల్లాయ్ వీల్స్ కోసం కొత్త డిజైన్తో ఫెండర్లపై 'రేసర్' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ కారు లెథెరెట్ అప్హోలరీని పొందుతుంది. ఇది డ్యాష్ బోర్డ్లో కాంట్రాస్ట్ స్టిచింగ్, కలర్ యాక్సెంట్ ద్వారా ఆకర్షణీయంగా ఉంటుంది. ఈ అంశాలన్నీ కారుకు సంబంధించిన స్పోర్టీ అనుభూతిని జోడించడానికి ఉపయోగించబడ్డాయి. సాంకేతికత వైపు హ్యాచ్బ్యాక్లో 360 డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్ప్లే, ఈఎస్సీ ప్రామాణిక ఫీచర్ వంటి అధునాతన ఫీచర్లతో వస్తుంది. 10.25 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వాయిస్-అసిస్టెడ్ సన్రూఫ్ ఉంటాయి. ఈ కారులో ఆరు ఎయిర్ బ్యాగ్లు ఉంటాయి. భవిష్యత్ లో బ్రాండ్ ఈ ఫీచర్లను సాధారణ వేరియంట్లకు ఫార్వార్డ్ చేసే అవకాశం ఉంది. టాటా ఆల్ట్రోజ్ రేసర్లో 1.2 లీటర్ మూడు సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. దీనిని బ్రాండ్ నెక్సాన్లో ఉపయోగిస్తుంది. ఈ పవర్ యూనిట్ దాని పనితీరులో గరిష్టంగా 120 హెచ్‌పీ శక్తిని, 170 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇండియన్ మార్కెట్లో విక్రయించే ఆల్ట్రోజ్ ఐటర్బో కంటే 10 హెచ్‌పీ, 30 ఎన్ఎమ్ ఎక్కువ. ఈ కారుకు సంబంధించిన స్పోర్టీ వెర్షన్ చక్రాలకు శక్తిని బదిలీ చేయడానికి 6 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌ను ఉపయోగిస్తుంది.

# బంగారం కొనే వారికి అలెర్ట్.. ఆ పథకాల్లో పెట్టుబడితో బంగారం కంటే మరిన్ని లాభాలు



భారతదేశంలో బంగారం కొనుగోలు అనేది తారాస్థాయిలో ఉంది. ముఖ్యంగా భారతదేశంలో బంగారంలో పెట్టుబడి అనేది కేవలం మహిళలు ధరించేలా నగల రూపంలోనే చేస్తారు. పెట్టుబడి అంశంలో చాలా మంది పెట్టుబడికి దూరంగా ఉంటారు. ఇప్పటికే అక్షయ తృతీయ వెళ్లి ఐదు రోజులైనా బంగారం షాపుల దగ్గర సందడి కనిపిస్తుంది. అయితే పెట్టుబడి అంశానికి వచ్చేసరికి బంగారం కంటే అధిక రాబడినిచ్చే చాలా పథకాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆర్నమెంట్ గోల్డ్ కొనేవారు తరుగు, మజూరీ విషయంలో చాలా నష్టపోతున్నారు. కాబట్టి బంగారంపై పెట్టుబడి పెట్టే వారికి అందుబాటులో ఉన్న టాప్ పెట్టుబడి పథకాల గురించి వివరాలను తెలుసుకుందాం. రియల్ ఎస్టేట్ గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశ రియల్ ఎస్టేట్ రంగం విపరీతమైన పెరుగుదలతో పాటు రూపాంతరాన్ని చూసింది. ఇప్పుడు దాని సృష్టి, భద్రత తప్ప మరేమీ కోరుకోని వారు చాలా లాభదాయకమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం వల్ల కలిగే ప్రయోజనాల్లో మూలధనం లేదా విలువ పెరుగుదల కచ్చితంగా ముఖ్యమైంది. ప్రాపర్టీ డెవలప్‌మెంట్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు సహజంగా జరిగే కారణంగా ఆస్తి విలువల ప్రశంస దాదాపు ఎల్లప్పుడూ పెద్ద నగరాలతో ముడిపడి ఉంటుంది. పెట్టుబడిదారులు పెట్టుబడిపై సానుకూల రాబడిని ఆశించవచ్చు. అద్దె ఆస్తిలో పెట్టుబడి నిస్సందేహంగా ఒక సాధారణ ఆదాయ వనరు కోరుకునే వ్యక్తుల కోసం అద్దె ఆస్తి పెట్టుబడి అత్యంత లాభదాయకమైన అంశం. అయినప్పటికీ మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇది సరైన నిర్ణయం అయితే మాత్రమే అవుతుంది. మీరు స్థలం, ఆస్తి ధరలు, డెవలపర్ విశ్వసనీయత, దీర్ఘకాలిక రాబడి సంభావ్యత వంటి అన్ని శ్రద్ధలను పూర్తి చేశారు. స్టాక్ మార్కెట్ పెట్టుబడి భారతదేశంలో పెట్టుబడిదారులకు బంగారం చాలా ఇష్టమైంది. ఇది డైవర్సిఫికేషన్ అవసరమని సూచిస్తుంది. అంతేకాకుండా రిస్క్ అంశాలను తెలుసుకోవడం, పరిగణనలోకి తీసుకోవడం తగిన పెట్టుబడి ఎంపికలు ముఖ్యం. మ్యూచువల్ ఫండ్స్ ప్రత్యామ్నాయంగా మీరు మ్యూచువల్ ఫండ్లను పరిశీలించాలనుకోవచ్చు. ఇది మీ కోసం మీ పెట్టుబడులను నిర్వహించే, మీకు అవసరమైన వైవిధ్యతను అందించే నిపుణుల నైపుణ్యాన్ని పొందేందుకు మిమ్మల్ని అనుమతిస్తుంది. విభిన్న మ్యూచువల్ ఫండ్ పథకాలతో మదుపరులు వీటిని ఎంచుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడి లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్, ఆశించిన రాబడి రేటుకు అనుగుణంగా సరిపోతాయి. ఫిక్స్ డిపాజిట్లు మూలధనాన్ని కాపాడుకోవాలనుకునే వారు బాండ్లు, ఫిక్స్ డిపాజిట్లు వంటి రుణ సాధనాలలో అధిక స్థిర రాబడిని ఇష్టపడతారు. ఈక్విటీ పెట్టుబడుల కంటే తక్కువ రిస్క్ స్థాయిలు ఉంటాయి.

# వ్యాపారం

## కారు లోన్ రీపేమెంట్ విషయంలో ఇబ్బందిపడుతున్నారా?

## ఈ టిప్స్ పాటిస్తే ఈజీ రీపేమెంట్





కారును కొనుగోలు చేయడం అనేది చాలా మంది జీవితాల్లో ఓ మైలురాయిగా ఉంటుంది. తరచుగా కారు రుణాల ద్వారా సులభతరం చేస్తారు. కారు రుణం తీసుకోవడం సర్వసాధారణమైనప్పటికీ రుణగ్రహీతలు తమ కారు లోన్‌లను ముందుగా చెల్లించడం వల్ల వడ్డీ ఖర్చులను ఆదా చేయడానికి, ఆర్థిక స్వేచ్ఛను త్వరగా పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను కూడా పరిగణించాలి. ప్రీపేమెంట్ విషయానికి వస్తే చాలా మంది తరచుగా గృహ రుణాల గురించి ఆలోచిస్తారు. కానీ కారు రుణాలు కూడా ముందస్తుగా చెల్లించి మీ మొత్తం ఆర్థికంగా మీరు స్థిరంగా ఉండవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కారు రుణాలను పొందే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే లోన్ రీపేమెంట్ ఈజీ అవుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కారు రుణాలను ముందస్తుగా చెల్లించడానికి అవసరమైన చిట్కాలను ఓ సారి తెలుసుకుందాం. ముందస్తు చెల్లింపు నిబంధనలు ఏదైనా ముందస్తు చెల్లింపు చేయడానికి ముందు ప్రీపేమెంట్ నిబంధనలు, షరతులను అర్థం చేసుకోవడానికి మీ కారు రుణ ఒప్పందాన్ని జాగ్రత్తగా సమీక్షించాలి. కొంతమంది రుణదాతలు ప్రీపేమెంట్ పెనాల్టీలు లేదా ఛార్జీలను విధిస్తారు. ప్రత్యేకించి మీరు లోన్ పదవీకాలం ప్రారంభంలో గణనీయమైన మొత్తాన్ని ముందుగా చెల్లిస్తే ఈ చార్జీల బాదుడు అధికంగా ఉంటుంది. ఈ నిబంధనలను తెలుసుకోవడం వల్ల మీరు ముందస్తు చెల్లింపు వ్యూహాల ఖర్చు ప్రభావాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. ఆర్థిక పరిస్థితి మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం ద్వారా ప్రీపేమెంట్ కోసం మీకు మిగులు నిధులు అందుబాటులో ఉన్నాయో? లేదో? నిర్ణయించుకోవాలి. కార్ లోన్ ప్రీపేమెంట్ కోసం నిధులను కేటాయించే ముందు అత్యవసర పొదుపులు, ఇతర బకాయిలు, భవిష్యత్తు ఆర్థిక లక్ష్యాలు వంటి అంశాలను పరిగణించాలి. ముందస్తు చెల్లింపు మీ మొత్తం ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీయదని నిర్ధారించుకోవాలి. విండ్ ఫాల్స్ ఉపయోగం బోనస్‌లు, పన్ను రీఫండ్స్ లేదా వారసత్వాలు వంటి విండ్‌ఫాల్‌లను స్వీకరిస్తే కారు లోన్ ప్రీపేమెంట్ కోసం కొంత భాగాన్ని కేటాయించవచ్చు. ఊహించని నిధులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం వల్ల మీ లోన్ అసలు, మొత్తం వడ్డీ భారాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి ర్యలు రుణాన్ని వేగంగా చెల్లించడంలో మీకు సహాయపడుతుంది. పాక్షిక ముందస్తు చెల్లింపులు మీ రుణాన్ని పూర్తిగా చెల్లించడం ఎల్లప్పుడూ అవసరం లేదు. మీరు పార్ట్ పేమెంట్ కూడా చేయవచ్చు. తద్వారా పెద్ద రుణ మొత్తాల నుంచి మిమ్మల్ని మీరు విడిపించుకోవచ్చు. పొదుపు వర్సెస్ పెట్టుబడి రాబడి ముందస్తు చెల్లింపుపై నిర్ణయం తీసుకునే ముందు ముందస్తు రుణం మూసివేత నుండి సంభావ్య వడ్డీ పొదుపులను అదే మొత్తాన్ని వేరే చోట పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు సంపాదించగల రాబడితో సరిపోల్చండి. రిస్క్, రాబడి, లిక్విడిటీ ఆధారంగా పెట్టుబడి ఎంపికలను మూల్యాంకనం చేసి మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోండి. రుణదాతతో చర్చలు జరపండి ముందస్తు చెల్లింపు ఎంపికలు, ఏవైనా అనుబంధ ఛార్జీల గురించి చర్చించడానికి మీ రుణదాతతో పరస్పర చర్చలు కొనసాగించడం ఉత్తమం. కొన్ని సందర్భాల్లో, రుణదాతలు ముందస్తు చెల్లింపు ఛార్జీలపై మినహాయింపులు లేదా తగ్గింపులను అందించవచ్చు. ప్రత్యేకించి దీర్ఘకాలిక కస్టమర్‌లు లేదా మంచి రీపేమెంట్ ట్రాక్ రికార్డ్‌లు ఉన్నవారికి ఈ చర్యలు దోహదం చేస్తాయి. చర్చలు మొత్తం ముందస్తు చెల్లింపు ఖర్చులను తగ్గించడంలో సహాయపడతాయి.

## పెన్షనర్లకు కేంద్రం గుడ్ న్యూస్.. సమస్యలన్నింటికీ ఒకేచోట పరిష్కారం..



అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికత మనిషికి అన్ని అంశాల్లోనూ మేలు చేస్తోంది. అన్ని రంగాల్లోనూ ఆధునిక టెక్నాలజీ వినియోగంలోకి రావడంతో వినియోగదారులకు సమయం, శ్రమ రెండూ ఆదా అవుతున్నాయి. ఇదే క్రమంలో ఇప్పుడు పెన్షనర్లకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా భాగస్వామ్యంతో ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ ను ప్రారంభించింది. పెన్షనర్ల అన్ని అవసరాలు, సమస్యలు ఒక్క చోటే పరిష్కారం లభించనుంది. ఇంతకీ ఏంటీ ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్? దీనిలో ఏముంటుంది? దీనితో పెన్షనర్లకు ఒరిగే ప్రయోజనాలు ఏమిటి? తెలుసుకుందాం రండి.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అంటే.. ఇంటిగ్రేటెడ్ పెన్షనర్స్ పోర్టల్ అనేది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను క్రమబద్ధీకరించడానికి రూపొందించిన ఒక సమగ్ర డిజిటల్ ప్లాట్ఫారమ్. పెన్షన్ సేవలను డిజిటలైజ్ చేయడమే ఈ పోర్టల్ లక్ష్యం అని పెన్షన్ అండ్ పెన్షనర్ల సంక్షేమ శాఖ (డీఓపీపీడబ్ల్యూ) వెల్లడించింది. ఇది పింఛనుదారులకు వివిధ పెన్షన్- సంబంధిత సౌకర్యాలను యాక్సెస్ చేయడానికి యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్ ఫేస్ ను అందిస్తుంది. పోర్టల్ ఎలా పనిచేస్తుందంటే.. ఐదు బ్యాంకుల పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు సేవలను ఒకే విండోలో ఏకీకృతం చేయడం ద్వారా, పోర్టల్ పదవీ విరమణ చేసిన వారికి పెన్షన్ నిర్వహణ ప్రక్రియను సులభతరం చేస్తుంది. ఈ ఇంటిగ్రేటెడ్ పోర్టల్ ముఖ్య ఫీచర్లను పరిశీలిస్తే.. ఈ పోర్టల్ వల్ల పదవీ విరమణ పొందినవారు తమ నెలవారీ పెన్షన్ స్లిప్పులను సౌకర్యవంతంగా యాక్సెస్ చేయడానికి, లైఫ్ సర్టిఫికెట్ల స్థితిని తనిఖీ చేయడానికి, ఫారమ్ 16 ను సమర్పించడానికి, చెల్లించిన బకాయిల స్టేట్ మెంట్ లను వీక్షించడానికి వీలు కల్పిస్తుంది. ప్రధాన బ్యాంకులతో ఇంటిగ్రేషన్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ), బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకుల నుంచి పెన్షన్ పోర్టల్ ను భవిష్య పోర్టల్ తో అనుసంధానించారు. దీని వల్ల పెన్షనర్లకు అదనపు మరింత అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. భవిష్య ప్లాట్ఫారమ్ మేలు..భవిష్య ప్లాట్ఫారమ్ అనేది ఈ పెన్షనర్ల ఇంటిగ్రేటెడ్ పోర్టల్లో అంతర్భాగం. ఇది పెన్షన్ ప్రాసెసింగ్, చెల్లింపు విధానాల ఎండ్-టు-ఎండ్ డిజిటలైజేషన్‌ను సులభతరం చేస్తుంది. ఈ ప్లాట్ఫారమ్ పదవీ విరమణ చేసిన వారి పనిని సులభతరం చేసే అనేక లక్షణాలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్ ఫార్మాట్లో పెన్షన్ చెల్లింపు ఆర్డర్ (పీపీఓ) జారీకి పెన్షన్ ఫారమ్లను ఆన్లైన్లో సమర్పించడాన్ని కలిగి ఉన్న పారదర్శక పెన్షన్ మంజూరు ప్రక్రియ కోసం ప్లాట్ఫారమ్ రూపొందించబడింది. దీని వల్ల పదవీ విరమణ పొందిన వారికి ఎస్ఎంఎస్ లేదా ఈ-మెయిల్ ద్వారా వారిపెన్షన్ మంజూరు పురోగతిపై సకాలంలో నవీకరణలు అందుతాయి. ఈ పోర్టల్లో సీపీఈఎన్జీఆం ఏఎంఎస్‌ను కూడా కలిగి ఉంది. ఇది పెన్షనర్ల సమస్యలను పరిష్కరిం చేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ.



# నువ్వు నాలో స్ఫూర్తిని నింపావు

## రానాకు సమంత బర్త్‌డే విషెస్

రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.



# అల్లుఅర్జున్ అరెస్టుపై ప్రముఖ నటుల కామెంట్లు

సినిమా వాళ్లకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే అత్యుత్సాహం సాధారణ పౌరుల రక్షణలో కూడా చూపించాలని కోరుకుంటున్నా. మనం మంచి సమాజంలో జీవించాలి. ఇదొక దురదృష్టకర ఘటన. దీని నుంచి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాలి. ఇకపై మరిన్ని జాగ్రత్తలు పాటించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలి. ఇక్కడ మనందరి తప్పు ఉంది. ఒక వ్యక్తిని నిందించడం కరెక్ట్ కాదు. - నాని నమ్మలేక పోతున్నా.. ప్రస్తుతం జరుగుతున్నది నమ్మలేక పోతున్నా. జరిగిన సంఘటన దురదృష్టకరం, చాలా బాధాకరం. అయితే, తప్పంతా ఒక వ్యక్తిపైకి నెట్టడం సమంజసం కాదు. - రష్మిక బాధాకరం.. సంధ్యా థియేటర్ వద్ద జరిగిన ఘటన బాధాకరం. మరిన్ని జాగ్రతలు తీసుకుని ఉండాల్సింది. ఈ ఘటనకు అల్లు అర్జున్‌ని బాధ్యుడిగా చేయడం దారుణం. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి. - అనిల్ రావిపూడి దురదృష్టకరం.. థియేటర్ వద్ద ఘటన దురదృష్టకరం. ఒక తల్లి ఆ రోజు ప్రాణాలు కోల్పోయింది. కానీ ఈ రోజు అల్లు అర్జున్ పట్ల జరిగింది మాత్రం చాలా కఠినమైన చర్య. - అడవి శేష్.. అన్యాయం.. ఈ ఘటన బాధాకరం. భద్రతాపరమైన, ఇతర అంశాలను నటీనటులు ఒక్కరే చూసుకోలేరు. జాగ్రత్తగా ఉండాలని మాత్రమే వాళ్లు చుట్టు పక్కల వారికి సూచిస్తుంటారు. ఒక వ్యక్తిని మాత్రమే నిందించడం అన్యాయం. - వరుణ్ ధావన్ జవాబు చెప్పాలి.. అల్లు అర్జున్ ఏమైనా టెర్రరిస్టా? ఇంట్లోకి దూరి అరెస్ట్ చేయడం ఏమిటి? ఈ అరెస్టుపై రేవంత్ రెడ్డి అందరికీ జవాబు చెప్పాలి.



# మీ ఘటనలో మీడియా తప్పు లేదు : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబు క్షమాపణలు తెలుపగా.. తాజాగా ఈ విషయంపై నటుడు మంచు మనోజ్ స్పందించాడు. ఈ ఘటనలో మీడియా తప్పు లేదు. నిస్సహాయ స్థితిలో నేను మీడియాను లోపలికి తీసుకువెళ్లాను. మా ఇంట్లోకి నన్ను అనుమతించకపోవడంతోనే మీడియా ప్రతినిధులను వెంట బెట్టుకుని తీసుకువెళ్లా. లోపలికి వెళ్లిన అనంతరం తనపై దాడి జరిగింది. ఈ ఘటనలో అసలు మీడియా తప్పు లేదు అంటూ మనోజ్ చెప్పుకొచ్చాడు.



# ఇది ముమ్మాటికీ రాజకీయమే : పూనమ్ కపూర్

చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం.. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడం.. హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడం.. రాత్రంతా బన్నీ జైల్లోనే ఉండటం అందరికీ తెలిసిందే. శనివారం ఉదయమే బన్నీని జైలు నుంచి విడుదల చేశారు. ఇక సెలెబ్రిటీలు అయితే బన్నీకి అండగా నిలిచారు. టాలీవుడ్ మొత్తం కదిలివచ్చింది. అల్లు అర్జున్ కోసం బాలీవుడ్ స్టార్లు కూడా మాట్లాడి మద్దతు తెలిపారు. ఇక సోషల్ మీడియాలో బన్నీ అరెస్ట్ మీద భిన్న వాదనలు అయితే వినిపించాయి. స్టార్ అయితే ఏంటి? నేషనల్ అవార్డు విన్నర్ అయితే ఏంటి? చట్టం ముందు అందరూ సమానులే.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని కొందరు అన్నారు. ఇక రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు అంటూ ప్రతి పక్షాలు మండిపడ్డాయి. ఈ హడావిడిలో పూనమ్ కౌర్ కూడా కొన్ని సెటైర్లు వేసింది. అల్లు అర్జున్ ఫోటోలను షేర్ చేస్తూ.. నా ఫేవరేట్ హీరో అని చెప్పింది. ఇక తాజాగా మరో ట్వీట్ వేసింది. ఇందులో అధికారాన్ని దుర్వినియోగం చేయడమే రాజకీయం.. ఆ అధికారాన్ని ప్రజల అభివృద్ధికి వాడటమే నాయకత్వం అంటూ కౌంటర్ వేసింది. అంటే రేవంత్ రెడ్డి తన పవర్‌ను మిస్ యూజ్ చేస్తున్నాడని, రాజకీయాలు చేస్తున్నాడని పూనమ్ కౌర్ చెప్పకనే చెబుతూ కౌంటర్లు వేసింది. అల్లు అర్జున్ మాత్రం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ.. చట్టపరిధిలో ఈ కేసు ఉందని, భారత న్యాయ వ్యవస్థ మీద తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ కేసు గురించి తాను బయట మాట్లాడను అని చెప్పేసి వెళ్లిపోయాడు. మరి నెక్ట్స్ బన్నీ ఎలాంటి స్టెప్ తీసుకుంటాడో చూడాలి. నాలుగు వారాల అనంతరం ఈ కేసులో ఏ ట్విస్టులు చోటు చేసుకుంటాయో చూడాలి.



# ఆ కుటుంబానికి ఆమె లోటు ఎవరూ పూడ్చలేనిది

### బాధిత కుటుంబానికి అండగా ఉంటా

### జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో అల్లుఅర్జున్

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం అరెస్ట్ అవ్వడంతో చంచల్‌గుడా జైలుకు తరలించగా.. హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో శనివారం ఉదయం జైలు నుంచి విడుదలై ఇంటికి వచ్చారు. అయితే ఉదయమే మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్ తాజాగా మరోసారి మీడియా ముందుకు వచ్చాడు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరం. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. ఆ కుటుంబానికి మరోసారి నా క్షమాపణలతో పాటు సానుభూతి తెలుపుతున్నా. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటాను. నేను సినిమా చూసేందుకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఈ ఘటన జరిగింది. ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదు. గత 20 ఏళ్లుగా థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తున్నా.. కానీ ఎప్పుడూ ఇలా జరగలేదు. నాకు అండగా నిలిచిన అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అంటూ అల్లు అర్జున్ చెప్పుకొచ్చాడు.

# అల్లు అర్జున్‌తో పెట్టుకుంటే సర్వనాశనం అవుతారు

## ప్రముఖ రచయిన చిన్నికృష్ణ సంచలన కామెంట్

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో అరెస్టైన టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలు నుంచి శనివారం ఉదయం 6.40 గంటలకు విడుదలయిన విషయం తెలిసిందే. జైలు నుంచి ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బన్నిని పరామర్శించేందుకు సినీ సెలబ్రిటీలు అల్లు నివాసానికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్న టాలీవుడ్ రచయిత చిన్ని కృష్ణ బన్నీ అరెస్ట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. అల్లు అర్జున్‌కు మరక అంటించాలని చుసిన ఏ నాయకుడు అయినా, ఏ ప్రభుత్వం అయినా సర్వనాశనం అయిపోతారని చిన్ని కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అల్లు అర్జున్ వెనకాల ఒక కుటుంబం ఉంది, అల్లు అర్జున్ వెనకాల చిరంజీవి అనే ఒక మహా శక్తి ఉంది అంటూ చిన్ని కృష్ణ తెలిపాడు.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com